www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 ఆదివారం

# వెలుతురు

రంగారెడ్డి। 07, ఏప్రిల్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 318, పేజీలు: 12, వెల: రూ.5/-



## మండుటెండల్లో చల్లటి వార్త

- రెండ్రోజుల్లో అక్కడక్కడా వర్షాలు
- వాతావరణశాఖ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్6(వెలుతురు): ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో రాగల రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ మిగతా.. 2లో

### మేనిఫెస్టో కాదు...

# భారతదేశ ఆత్మ

### పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు

- కార్పోరేట్ కంపెనీలకు లక్షలకోట్లు మాఫీ
- రైతులకు మాత్రం మొండిచేయిచూపిన మోడీ
- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు
- ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ
- నిరుద్యోగులకు తోణ ఉద్యోగావకాశాలు..ఉపాధి కల్పన
- తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేసిచూపాం
- దేశంలోనూ ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం
- గత సిఎం కెసిఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు
- మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని అకాంక్ష
- తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ

హైదరాబాద్,ఏప్రిల్6(వెలుతురు): నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని.. ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని.. తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటివని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యోగులకు సంవత్సరానికి రూ.1 లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు.. ఆఫీసులో, ఇంట్లో కలిపి రెండు ఉద్యోగాలు చేస్తున్నారని ప్రశంసించారు. సంవత్సరానికి ప్రతి పేద మహిళకు రూ.1 లక్ష ఇస్తామని, ఆ డబ్బులను నేరుగా బ్యాంకుల్లో వేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో తరహాలోనే దేశంలోనూ కులగణన చేస్తామని, కులగణన చేస్తే అన్ని విషయాలు బయటపడతాయని వెల్లడించారు. దేశంలో ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు.. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తామని మాటిచ్చారు. అలాగే.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు కనీసం వేతనం రోజుకి రూ.400 అందిస్తామని చెప్పారు. భారత్‌లోనే ప్రముఖ కంపెనీ ఓనర్లలో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లేరని.. అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యం ఉండాల్సినంత లేదని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో కూడా సర్వే చేసి.. భారత్‌లోని ధనం ఎవరి దగ్గర ఉందో బయటపెడతామని అన్నారు. ప్రజల హక్కులను ప్రజలకు తప్పకుండా అందించి తీరుతామని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తెలంగాణతో తనకున్నది రాజకీయ సంబంధం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కుటుంబ సంబంధం అన్నారు. తెలంగాణ ప్రజలు విద్వేషాల బజార్లో ప్రేమ దుకాణాలను తెరిచారు. జీవితాంతం మీకు అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్నా. రాష్ట్రం నుంచి చిన్న పిల్లోడు నన్ను పిలిచినా ఇక్కడికి వస్తాను. తెలంగాణ కొత్త రాష్ట్రం. కాంగ్రెస్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. మేడ్ ఇన్ చైనా కంటే.. మేడ్ ఇన్ తెలంగాణ అనే వ్యవస్థగా మారాలి' అని రాహుల్ అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లుగానే.. జాతీయస్థాయిలోనూ కచ్చితంగా అమలుచేసి తీరుతామని రాహుల్ గాంధీ అన్నారు. కొన్ని నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలోనే గ్యారంటీ కార్డు విడుదల చేశాను. రూ.500 సిలిండర్, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి, గ్యారంటీలు ఇచ్చాం. వాటిని అమలు చేస్తున్నాం. ఈ సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఇప్పటికే 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశాం. మరో 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. ప్రజల మిగతా.. 2లో




### దేశ ప్రజాస్వామ్యానికి

## తీవ్ర ముప్పు

- 370 సీట్ల లక్ష్యం కోసం విపక్షాలకు బెదరింపులు
- రాజ్యాంగాన్ని మార్చేందుకు మోడీ కుట్రలు
- జైపూర్ ఎన్నికల ప్రచారంలో సోనియా విమర్శలు



జైపూర్,ఏప్రిల్6(వెలుతురు): దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నిప్పులు చెరిగారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ మిగతా.. 2లో

### బిఆర్ఎస్‌ను తొక్కినట్లే..

## బిజెపిని తొక్కుతాం

- నమో అంటే..నమ్మించి మోసం చేయడం
- ఇచ్చిన హామీలు అమలు చేయని మోడీకి ఓటెందుకు
- మద్దతు ధరలు ఇవ్వనందుకా... రైతులను కాల్చి చంపినందుకా ?
- ఉద్యోగాల పేరుతో మోసం చేసినందుకా..
- ఎందుకు బిజెపికి ఓటేయాలో ప్రజలు ఆలోచించాలి
- కెసిఆర్ ఇష్టం వచ్చినట్లే మాట్లాడితే చర్లపల్లిలో చిప్పకూడు ఖాయం
- తుక్కుగూడ సభలో ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్6(వెలుతురు): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కార్యకర్తల చెమట చిందించడం వల్ల తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం మిగతా.. 2లో




### కెసిఆర్ చేసిన ద్రోహానికి

## బొంద పెట్టాల్సిందే

- కాళేశ్వరం పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారు
- మిషన్ భగీరథలో వేలకోట్ల కుంభకోణం
- చేనేతకు చేసిన ద్రోమం అంతా ఇంతాకాదు
- మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, జూపల్లి, పొన్నం

హైదరాబాద్,ఏప్రిల్6(వెలుతురు): తెలంగాణకు భారాస అధ్యక్షుడు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోతులో పాతిపెట్టాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. కరీంనగర్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు మండిపడ్డారు. గత ప్రభుత్వ మిగతా.. 2లో

## తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

- కెసిఆర్ ప్రజలకోసం ఎర్రటి ఎండలో వచ్చారు
- సిఎం రేవంత్ మాత్రం ఐపిఎల్ మ్యాచ్‌లు చూశారు
- మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథా
- పిల్లర్లు కుంగాయంటూ బద్‌నామ్ చేస్తూ పోతున్నారు
- ఎన్నికల హామీల అమలులో పూర్తి నిర్లక్ష్యం
- రైతుదీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు



రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్6(వెలుతురు): తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఈ దుస్థితి ఊహించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో రైతు దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లోకి తిరిగితే.. సీఎం రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ఆవేదన చెందుతున్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని అడిగితే ఎన్నికల కోడ్ ఉందని అంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాలి. మేము కూడా ఉత్తరం రాస్తాం. కరువు వస్తే మమ్మల్ని తిడుతారా.? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది 14 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. 'అప్పుడు వర్షాలు పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు వర్షాలు పడలేదని అంటున్నారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ.7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ డబ్బులు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఆపింది. ఇప్పుడు ఆ డబ్బులు మిగతా.. 2లో

## మేము రామమందిరం నిర్మించాం

- కాంగ్రెస్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించింది
- ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి కూడా రాలేదు
- అజ్మీర్ సభలో ప్రధాని మోడీ విమర్శలు




జయపుర,ఏప్రిల్6(వెలుతురు): నవ భారత నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని రాజస్థాన్ అజ్మీర్ ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అజ్మీర్ లో పర్యటించారు. ప్రధాని మోదీ రోడ్ షోకు భారీ సంఖ్యలో జనం రోడ్లపైకి వచ్చారు. ప్రధాని మోదీకి చేతులు ఊపుతూ అభివాదం చేశారు. రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు అయన. కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన రామమందిర నిర్మాణాన్ని తాము నిర్మించామన్నారు. ఈ నిర్మాణంతో మీరందరూ ఆనందంగా ఉన్నారా లేదా అని ప్రజలను అడిగారు ప్రధాని మోదీ. కానీ కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు. నిర్మాణం పక్కన పెడితే ప్రాణప్రతిష్ఠ రోజు హాజరుకాలేదన్నారు. ఈ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ వల్ల మీ మనసుకు శాంతి చేకూరిందా లేదా అని అడిగారు. కానీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు హాజరైతే మిగతా.. 2లో

### భారత్ ఎన్నికల్లో

## చైనా జోక్యం..

- మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన



న్యూఢిల్లీ,ఏప్రిల్6(వెలుతురు): భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల పక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను (ంఎ) అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ (ఓతిఇసనీబనౌబి) తెలిపింది. ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల మిగతా.. 2లో



## కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణెశ్


న్యూఢిల్లీ,ఏప్రిల్6(వెలుతురు): సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణెష్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటన చేసింది.

మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే.సీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. గణెళిష్ ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కంటోన్మెంట్ అభ్యర్థిపై అనేక చర్చల అనంతరం చివరకు గణెళిష్ పేరునే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో శ్రీగణెశ్ ఇక్కడి నుంచే పోటీచేసి ఓడిపోయారు.

### వివేకా హంతకులు

## దర్జాగా ఉన్నారు

- వ్యవస్థలు ఏమీ చేయలేక పోతున్నాయ్
- హంతకులు చట్టసభలకు వెళ్లొద్దన్నదే లక్ష్యం
- షర్మిల రాజకీయంగా ఎదగకుండా కుట్రలు
- హైదరాబాద్‌లో సునీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్




హైదరాబాద్,ఏప్రిల్6(వెలుతురు): వైఎస్ వివేకాను హత్య చేసిన వారు దర్జాగా బయట తిరుగుతుంటే.. వ్యవస్థలు ఏమీ చేయలేకపోతున్నాయని ఆయన కుమార్తె డాక్టర్ సునీత ఆవేదన వ్యక్తం చేశారు. హంతకులు అధికారంలో ఉంటే ఎప్పటికీ న్యాయం జరగదన్నారు. వైఎస్ వివేకా హత్యపై ఐదేళ్లుగా జరుగుతున్న పోరాటంలో ఎన్ని కష్టాలుంటాయో ఇప్పుడు అర్థమైందని చెప్పారు. ఎన్నికల వేళ వైఎస్ సునీతా రెడ్డి సంచలనానికి తెరలేపారు. వైఎస్ వివేకా హత్య కేసులో న్యాయం చేయాలంటూ 'జస్టిస్ ఫర్ వివేకా' పేరుతో ప్రజెంటేషన్ ఇచ్చారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె.. వివేకానంద రెడ్డి హత్య ఒక రాజకీయ మిగతా.. 2లో

GeneralNEWS


## మండుటెండల్లో చల్లటి వార్త

**మొదటిపేజీ తరువాయి..**

గద్వాల జిల్లాల్లో వడగాలులు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులుంటాయని చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రాత్రిపూట వేడిగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వివరించింది.

## కెసిఆర్ చేసిన ద్రోహానికి బొంద పెట్టాల్సిందే

**మొదటిపేజీ తరువాయి..**

అస్తవ్యస్త పాలన వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ కెసిఆర్ తెచ్చిన కరువు అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ పేరుతో రూ. వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. చేనేత కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందే కేసీఆర్ అని, మంత్రి పొన్నం ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులను సృష్టించిందే భారాస ప్రభుత్వమని అన్నారు. సిరిసిల్ల జిల్లా చేనేత కార్మికులను ఇంటికి భోజనానికి పిలిపించి చెప్పిన ఒక్క మాటైనా అమలు చేయలేదని విమర్శించారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ డిజైన్ మార్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. వరద కాల్వలు ఎండిపోవడానికి అప్పటి భారాస ప్రభుత్వమే కారణమని, నిపుణుల అభిప్రాయం మేరకే ప్రాజెక్టులపై ముందుకెళ్తామని అన్నారు. కృష్ణా జలాలను ఏపీ సీఎం జగన్ తీసుకుపోతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారని ఆరోపించారు. రూ.90 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టు కట్టలేకపోయావు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో ఉరిశిక్ష వేస్తారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో వారం వారం సమీక్షిస్తున్నాం. వారి ఇబ్బందులను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. 26 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ పొగరు వల్లే భారాసకు అతి తక్కువ సీట్లు వచ్చాయని విమర్శించారు. ఆయన మాటలను ప్రజలు ఇంకా నమ్మే పరిస్థితి లేదన్నారు.

## మేము రామమందిరం నిర్మించాం

మొదటిపేజీ తరువాయి..

వారిని దూరం పెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఇది శాంతి చూకూరుస్తుందా అని ప్రశ్నించారు. దేశంలో శ్రీరామ చంద్ర ప్రభువును అనాదిగా పూజిస్తూ వస్తున్నామని, ఎవరైనా ఇతరులు పలకరిస్తే కూడా రాం రాం అని వినయంగా సమాధానం ఇస్తామని చెప్పుకొచ్చారు. అలాంటిది కాంగ్రెస్ రామ మందిర నిర్మాణంలో భాగస్వామ్యం కాకపోవడంపై చురకలు అంటించారు. అలాగే కాంగ్రెస్ వల్ల అభివృద్ధి మొత్తం వెనుకకు వెళ్లిపోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నడూ పేదల, అట్టడుగువర్గాల శ్రేయస్సు గురించి.. యువకుల గురించి ఆలోచించలేదన్నారు. 100 ఏళ్ల భారతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఈ ప్రధాని పదవిని పౌరులు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.

## వివేకా హంతకులు దర్జాగా ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి..**

కుట్రగా అభివర్ణించారు. 2009 వైఎస్‌ఆర్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను కుట్రలో భాగంగా పేర్కొన్నారు. తనకు ఏ రాజకీయ పార్టీలతో సబంధం లేదని సునీత స్పష్టం చేశారు. తనకు కావాల్సిన న్యాయం కోసం పోరాటం చేస్తున్నానని అన్నారు. అందులో భాగంగానే రాజకీయ పార్టీలు, బ్యూరో క్రాట్స్‌ని కలిశానని, కలుస్తానని స్పష్టం చేశారు. ఎవరి పని వాళ్ళు చేస్తే తనకెలాంటి అభ్యంతరం లేదన్నారు. తనకు ఫేవర్ చేయాలని కూడా తాను కోరుకోవడం లేదన్నారు. వివేక కేసులో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. తనకు చదువు, తెలివి, స్థోమత ఉన్నా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి అని వివరించారు. అవినాష్ రెడ్డిని గెలవకుండా చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. తన పోరాటం రాజకీయం కోసం కాదని.. న్యాయం కోసమని స్పష్టం చేశారు. 2009కి ముందు వైఎస్‌ఆర్, వివేకా ఎవరో ఒకరు కడప ఎంపీగా పోటీ చేశారు. వైఎస్‌ఆర్ చనిపోయిన సమయంలో జగన్ ఎంపీగా ఉన్నారు. పులివెందులలో ఎవరు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగింది. చర్చలో వైఎస్ భాస్కర్ రెడ్డి పేరు ముందుకు వచ్చింది. ఆయన పోటీ చేయడాన్ని వివేకా అంగీకరించలేదు. షర్మిల లేదా విజయమ్మ పోటీ చేయాలని వివేకా చెప్పారు. ఈ సమయంలో వివేకాకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అయితే..దీనిని జగన్ వ్యతిరేకించారు. ఆ తర్వాత జగన్, విజయమ్మ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బయటకు వచ్చారు. 2011 ఉప ఎన్నికలో జగన్, విజయమ్మ పోటీ చేశారు. ఆ తర్వాత జగన్‌తో ఉండాలని నిర్ణయించి వివేకా కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారని అన్నారు. ఆ తర్వాత సీబీఐ కేసుల్లో జగన్ అరెస్టయి జైలులో ఉన్నారు. షర్మిల పార్టీని భుజాన వేసుకుని నడిపించింది. జగన్ వెంట వచ్చిన ఎంపీలు, ఎమ్మెల్యేల రాజీనామా తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో షర్మిల ప్రచారం చేసి గెలిపించారు. ఉప ఎన్నికల్లో విజయం తర్వాత షర్మిలకు ఆదరణ వస్తోందని పక్కనపెట్టారు. 2014 ఎన్నికల్లో కడప నుంచి ఆమె పోటీ చేస్తారని అందరూ భావించారు. అయితే.. ఆ స్థానాన్ని అవినాష్ రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించారు. ఇది వివేకాకు ఇష్టం లేదు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓటమిపాలయ్యారు. అవినాష్ కుటుంబం వెన్నుపోటుతో ఆయన ఓటమిపాలైన విషయం స్పష్టమైంది. నా కుటుంబంలోని వారే వివేకాను హత్య చేశారని నేను మొదట నమ్మలేదు. వారిని సంపూర్ణంగా విశ్వసించడం నేను చేసిన పొరపాటు అని ఆమె అన్నారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీని అంతా తానై షర్మిల చూసుకుందన్నారు సునీత. 3,000 కిలోమీటర్ల పాదయాత్రను జగన్ కోసమే షర్మిల చేసిందని గుర్తు చేశారు. పార్టీ కోసం పనిచేసిన కుటుంబ సభ్యులు షర్మిల, వివేకాకు జగన్ అన్యాయం చేశారని ఆరోపించారు. జగన్ జైల్‌లో ఉన్న సమయంలో 2012 బై ఎలక్షన్లలో షర్మిల పోరాటంతోనే వైసీపీకి సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. షర్మిల చరిష్మా చూసి అక్కసుతో ఆమెను దూరం పెట్టారని ఆరోపించారు. 2019 ఎలక్షన్‌లో షర్మిలకు కడప లేదా వైజాగ్ నుండి సీటు ఇస్తారని భావించారన్నారు. కానీ, షర్మిలకు ఎలాంటి సీటును జగన్ కేటాయించలేదన్నారు. 2024 ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోవాలి షర్మిల గెలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు సునీత. తమ కుటుంబంలో కడప ఎంపి సీట్ చాలా కీలకం అని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చనిపోయాక 2009 నుండి కుటుంబంలో విబేధాలు మొదలయ్యాయని అన్నారు. కడప ఎంపీ, పులివెందుల ఎమ్మెల్యే సీట్లలో తమ కుటుంబం నుండే పోటీ చేశారని సునీత పేర్కొన్నారు. 2009 ముందు వరకు ఎంపీగా వివేకా, ఎమ్మెల్యేగా వైఎస్‌ఆర్ పోటీ చేస్తూ వచ్చారన్నారు. సీబీఐ , కోర్టులలో న్యాయం జరగాలంటే ఆలస్యం అవుతుందని.. అందుకే ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తున్నానని చెప్పారు. అవినాష్ రెడ్డి లాంటి హంతకులు చట్టసభలకు వెళ్లొద్దు అన్నదే తన ధ్యేయం అని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో సానుభూతి కోసమే వివేకానంద రెడ్డిని హత్య చేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు సునీత. 2019 ఎన్నికల్లో అవినాష్ గెలుపు కోసమే వివేకా ప్రచారం చేశాడని.. కానీ అవినాష్ వాళ్ళు చంపాలను కున్నారని సునీత ఆరోపించారు. రేపటి ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోయినా కూడా తన పోరాటం కొనసాగుతుందని సునీత స్పష్టం చేశారు.

## భారత్ ఎన్నికల్లో చైనా జోక్యం..

**మొదటిపేజీ తరువాయి..**

ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది. తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే. వారిద్దరూ ఏఐతో ఎదురవుతున్న సరికొత్త సవాళ్ల గురించి చర్చించారు. 'ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోదీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఏఐ పెద్ద అవకాశమని.. అయితే సవాళ్లు ఉన్నాయని బిల్‌గేట్స్ హెచ్చరించారు.

## బిఆర్ఎస్‌ను తొక్కినట్లే.. బిజెపిని తొక్కుతాం

**మొదటిపేజీ తరువాయి..**

ఏర్పడిందని గుర్తుచేశారు. బిఆర్‌ఎస్‌ను తొక్కినట్లే బిజెపిని కూడా తొక్కాలన్నారు. పదేళ్లుగా ప్రధాని పదవిలో ఉన్న మోడీ.. మరోమారు ఎందుకు ప్రధాని కావాలని అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వనందుకా..రైతులపై కాల్పులు జరిపినందుకా అంటూ విమర్శలు గుప్పించారు. తుక్కుగూడలో జరిగిన జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గోదావరి, కృష్ణా నది పోటెత్తి సునామీ సృష్టిస్తే ఎలా ఉంటుందో తుక్కుగుడ అలా కనిపిస్తోందని కార్యకర్తలను రేవంత్ రెడ్డి ఉత్తేజ పరిచారు. తమపై గుజరాత్ ఆధిపత్యం నడవదని తేల్చిచెప్పారు. ఉద్యోగాల పేరుతో బీజేపీ మోసం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతులను చంపినందుకు బీజేపీకి ఓటేయాలా? మతాల మధ్య చిచ్చు పెట్టినందుకు వేయాలా..? అని రేవంత్ అడిగారు. ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య చిచ్చు పెట్టి మరోసారి అధికారంలోకి వద్దామని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. హైదారాబాద్‌లో వరదలు వస్తే ప్రధాని మోదీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. మోదీకి తెలంగాణ అంటే చిన్న చూపు అని వివరించారు. నమో అంటే కొత్త అర్థం చెప్పారు. నమ్మితే మోసం పోవడం ఖాయం అన్నారు. బీజేపీని బొంద పెట్టే వరకు నిద్రపోవద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

తెలంగాణలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఎలా ఓడించారో.. బీజేపీని అలాగే ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని.. జూన్ 9న ఢిల్లీలో మువ్వన్నెల జెండా ఎగరాలని అన్నారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని.. వారి కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని పేర్కొన్నారు. 'కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో వందేళ్ల విధ్వంసం సృష్టించారు. వారు ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటాం అని కేసీఆర్ అనుకుంటున్నారు. అలా ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు.. రేవంత్ రెడ్డిని. ఎలా పడితే అలా మాట్లాడితే కేసీఆర్ ను జైల్లో పెడతాం. ఆయనకు చెర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపించడం ఖాయం. నువ్వు పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టివ్వలేదు. నేను మాత్రం నీకు తప్పకుండా చెర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తా. ఆయన కాలు విరిగింది. కూతురు జైలుకెళ్లారని జాలి చూపించాం అన్నారు. బిడ్డ, కొడుకు, అల్లుడు, ఆయన అందరూ కలిసి ఉండేలా ఇల్లు కట్టిస్తానని అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని కేసీఆర్‌కు రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. కరీంనగర్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి భాష ఇలాగే ఉంటుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే కేసీఆర్ బయట తిరగలేరని తీవ్రంగా హెచ్చరించారు. కేసీఆర్‌కి కష్టం వచ్చిందని మానవత్వంతో మౌనంగా ఉన్నామన్నారు. ఢిల్లీ నుంచి రాష్ట్రానికి నిధులు కావాలంటే రాష్ట్రంలో 14 మంది ఎంపీలను గెలిపించాలి.' అని రేవంత్ పేర్కొన్నారు. తమ పాలన నచ్చితే పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాల్లో గెలిపించాలని కోరారు. తమ పాలన నచ్చకపోతే ఆలోచించాలని చెప్పారు. రాహుల్ గాంధీని దేశానికి ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. గంట గంటకు డ్రెస్ మార్చి, చెప్పిన అబద్ధం చెప్పకుండా ఉండే మోదీ ప్రధాని కావాలా అని ప్రశ్నించారు. రానున్నవి ఎన్నికలు కావు పోరాటమని చెప్పారు. మోదీ కుటుంబానికి, గాంధీ కుటుంబానికి జరుగుతున్న పోరాటం ఇదని అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ, ఎలక్షన్ కమిషన్ మోదీ కుటుంబమని చెప్పారు. ప్రాణ త్యాగం చేసిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పదవి త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తమ కుటుంబమని చెప్పారు. రాహుల్ గాంధీతో తెలంగాణ కలిసి నడుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భారాసను తుక్కుతుక్కు గా ఎలా ఓడించామో.. కేంద్రంలో భాజపానూ అలాగే ఓడించాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని కోరారు. గుజరాత్ మోడల్‌పై 'వైబ్రెంట్ తెలంగాణ' ఆధిపత్యం చూపిస్తోంది.

ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదేళ్లలో మోదీ 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం 7 లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు 17 నెలలు పోరాడారు. ఈ క్రమంలో 750 మంది చనిపోయారు. బాధిత కుటుంబాలను మోదీ పరామర్శించలేదు. జాతీయ ఎన్నికల మ్యానిఫెస్టోను తెలంగాణ నుంచి రాహుల్ గాంధీ విడుదల చేయడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ అన్నారు. తుక్కుగూడ నుంచి జాతికి 5 గ్యారంటీలను అంకితం చేశారన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ జండా ఎగురబోతుందన్నారు.

## తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

**మొదటిపేజీ తరువాయి..**

ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితే ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని అంటూ మండిపడ్డారు.

'డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరఫున కొట్లాడకుండా ఆగుతామా?. వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలి. రైతు భరోసా, రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటెయ్యండి.

రాని వాళ్లు మాకు ఓటెయ్యండి. హామీలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత ఉంది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. హామీలపై సర్కారును నిలదీద్దాం. 420 కాంగ్రెస్ హామీలను ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. 30 వేల ఉద్యోగాలు ఇచ్చా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి.. మీ ప్రభుత్వం వచ్చాక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. ఈ రోజు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. ప్రభుత్వం నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు

**మొదటిపేజీ తరువాయి..**

సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజ స్థాన్‌లోని జైపూర్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరి స్తున్నారని, ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్ఖాండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోకు 'న్యాయ్ పాత్ర' అనే పేరు పెట్టిందని, ఇది ఎంతమాత్రం ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రకటనల జాబితా ఎంతమాత్రం కాదని, న్యాయం కావాలని కోరుకుంటున్న దేశప్రజల వాణి అని అన్నారు.

## మేనిఫెస్టో కాదు... భారతదేశ ఆత్మ

మొదటిపేజీ తరువాయి..

హృదయాల నుంచి పుట్టిందే మా గ్యారంటీల పత్రం. జాతీయ మేనిఫెస్టోలో 5 గ్యారంటీలు ఉన్నాయి. విద్యావంతులైన యువకులకు సంవత్సరం శిక్షణతోపాటు నెలకు రూ.8,500 ఇస్తాం. మహిళా న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తాం. వాటిని నేరుగా బ్యాంకులోనే జమ చేస్తాం. ఇది ఓ విప్లవాత్మక పథకం. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ.లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదని అన్నారు. మోదీ ప్రభుత్వం ధనవంతులకే రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతుకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర ఇస్తాం. జాతీయస్థాయిలో కనీస వేతనం రూ.400కి పెంచుతాం. ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచుతాం. దేశంలో 50శాతం జనాభా బీసీలుండగా... 8శాతం ఎస్టీలు, 15శాతం మంది మైనార్టీలు ఉన్నారు. మొత్తంగా 90శాతం పేదలే ఉన్నారు. దేశంలో ఏ సంస్థలో చూసినా ఈ 90శాతం మంది కనిపించరు. దేశంలోని 90 మంది ఐఏఎస్ అధికారులు ఉంటే ముగ్గురే బీసీలు. జనాభాలో ఓబీసీలు 50శాతం.. ఐఏఎస్‌ల్లో ఓబీసీల వాటా 3 శాతం మాత్రమే అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని, ఇదే పార్టీ అభిమతమని చెప్పారు. మోదీ వద్ద ధనం, సీబీఐ, ఈడీ ఉంటే.. కాంగ్రెస్ వద్ద ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయన్నారు. గత సీఎం కెసిఆర్ ఎలా పనిచేశారో మీ అందరికీ తెలుసు. వేల ఫోన్లు ట్యాప్ చేయించారు. రెవెన్యూ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను దుర్వినియోగం చేశారు. ట్యాపింగ్ ఆధారాలు దొరక్కుండా నదుల్లో పడేశారు. బెదిరించి, భయపెట్టి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇక్కడ మాజీ సీఎం చేసిందే.. కేంద్రంలో మోదీ చేస్తున్నారు. మోదీ వచ్చే ముందు ఈడీ వస్తుంది. దేశంలోనే



భాజపా అతిపెద్ద వాషింగ్ మెషీన్‌గా మారింది. దేశంలోని అవినీతిపరులంతా మోదీ ముందే నిల్చొన్నారు. ఎన్నికల సంఘంలోనూ మోదీ మనుషులున్నారు. ఎలక్టోరల్ బాండ్ల జాబితా చూస్తే ఏం జరిగిందో మీకే అర్థమవుతోందని అన్నారు. ఈ సభకు భారీగా జనం హాజరయ్యారు. తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ జనజాతర సభ నిర్వహించింది. కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం, సీనియర్ నేతలు విహెచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ

### గవర్నర్‌ను కలసి కోరిన బిజెపి బృందం
### సిబిఐకి అప్పగిస్తేనే దోషులు బయటపడతారు
### రేవంత్ సర్కార్ ఉదాసీనంగా ఉందన్న లక్ష్మణ్

**హైదరాబాద్,ఏప్రిల్6(వెలుతురు):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్‌ను కోరింది. ట్యాపింగ్ కేసు పూర్తి వివరాలతో ముఖ్య నాయకులంతా ఓ లేఖ రాశారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీస్ ఉన్నతాధికారులు అరెస్ట్ అయ్యారని లేఖలో నేతలు తెలిపారు. మరికొందరు పోలీసుల పై దర్యాప్తు కొనసాగుతున్నదని ..ఈ ట్యాపింగ్‌లో గత పాలకుల ప్రమేయం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కేసులో నిజనిజాలు వెలుగులోకి రావాలంటే సిబిఐ విచారణ జరపాలని గవర్నర్ ను అభ్యర్థించింది. లేఖపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపి లక్ష్మణ్‌తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతకాలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు ఎవరు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. అందుకు సీబీఐకి ఈ కేసును అప్పగిస్తేనే అసలు దోషులు బయటపడతారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం అత్యంత దారుణమని అన్నారు. ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని ఈ వ్యవహారం నడిచిందన్న వార్తలు కలవరపెడుతున్నాయన్నారు.



సీబీఐకి ఈ కేసును అప్పగించినప్పుడే న్యాయం జరుగుతుందని కె. లక్షణ్ అన్నారు. ప్రభుత్వం కూడా సీబీఐకి అప్పగించి చిత్తశు ద్ధిని నిరూపించు కోవాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై టామ్ అండ్ జెర్రీ మాదిరి కాంగ్రెస్, బీఆర్ఎస్ కొట్టుకుంటు న్నాయని సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశ భద్రతకు భంగం కలిగించేలా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సాగిందని, ఇందులో అసలు సూత్రధారులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రధాని మోదీ పదేండ్ల పాలన, అభివృద్ధిపై చర్చ జరగకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం, ధరణి, ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలతో ప్రతిరోజు పతాక శీర్షికల్లో వార్తలు వచ్చేలా రేవంత్ కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ అనేక ఆరోపణలు చేసిందని, కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని లక్ష్మణ్ మండిపడ్డారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ దానిపై ఇప్పటి వరకు విచారణ జరిపించలేదు. ధరణి పోర్టల్ పై కమిటీ వేసి మసిపూసి మారేడుకాయ చేశారు. మద్యం విక్రయాలు, విద్యుత్ కొనుగోళ్లలోనూ అవినీతి జరిగింది. వాటిపైనా విచారణ జరిపించడం లేదని ఫైర్ అయ్యారు. 2018అసెంబ్లీ ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్నికలు, దుబ్బాక, మునుగోడు బై ఎలక్షన్లలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిందే ఫోన్ ట్యాపింగ్ వల్ల. ఇవన్నీ తెలిసి కూడా ఎందుకు ఉపేక్షిస్తున్నారో.. రేవంత్ సర్కార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.









# జన జాతర బహిరంగ సభ విజయవంతం

పెద్ద ఎత్తున తరలి వచ్చిన కార్మికులు...

నల్గొండ జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు సైదులు ఆధ్వర్యంలో తరలిన కార్మికులు

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో తలివచ్చిన కార్మికజనం

వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో తరలిన కార్మికులు

వివిధ జిల్లాల ప్రెసిడెంట్ల సమక్షంలో పెద్దఎత్తున తరలిన కార్మికులు

కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం

ఎలక్షన్ క్యాంపెయినింగ్ లో సైతం మరింత పెద్ద ఎత్తున తరలుతాం..!

రాహుల్ గాంధీ గెలుపుకు సంకేతం తెలిపిన తెలంగాణా రాష్ట్ర ప్రజలు...

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 6, 2014:** శనివారం జరిగిన జనజాతర భారీ బహిరంగ సభను విజయ వంతం చేసేందుకు కృషి చేసిన ఐఎన్టియుసి అన్ని జిల్లాల అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (4,50,000) నాలుగు లక్షల యాభై వెల ఇందిరమ్మ ఇల్లు కట్టించి తీరుతాం అని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ హామీని ప్రజల్లోకి కార్మికవర్గంలోకి పెద్ద ఎత్తున తీసుకుపోవాలని రాహుల్ గాంధీ చేపట్టిన ఐదు గ్యారంటీలను గడప గడపకు అట్టడుగువర్గాలకు తీసుకొని పోయి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసేలా ప్రేరేపించాలని గడప గడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను చేర్చేబాధ్యత మన ఐఎన్టియుసి ఫెడరేషన్ పూర్తి బాధ్యత తీసుకొని వెళ్తుందని అన్నారు. అదేవిధంగా రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలంటే ప్రతి ఎంపీ సీటు కాంగ్రెస్ పార్టీకి చాలా కీలకం అని పదిహేడు ఎంపీ సీట్లలో ఖచ్చితంగా 14సీట్లు గెలిచేలా మన కార్మిక లోకం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయ వంతంలో భాగస్వామ్యం వహించిన నల్గొండ జిల్లా అధ్యక్షులు సైదులుకు, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్ కు వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి కి మరియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## లంచం తీసుకుంటూ ఏసిబికి
# పట్టుబడ్డ ఎస్సై, కానిస్టేబుల్

**హైదరాబాద్ ఏప్రిల్ 6(వెలుతురు):** ఓ వివాదం విషయంలో బాధితుడి నుంచి లంచం తీసుకుంటూ మాదాపూర్ ఎస్సై, కానిస్టేబుల్ శనివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎం. రంజిత్, రైటర్ విక్రమ్ రూ.20,000 లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మాదాపూర్‌లోని సాయినగర్‌కు చెందిన




ముడావత్ లక్ష్మణ్ నాయక్ ఇంటి నిర్మాణం చేస్తున్నాడు. తన భూమిలో లక్ష్మణ్ నాయక్ ఇంటి నిర్మాణం చేస్తున్నాడని సుధా అనే మహిళ మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు లక్ష్మణ్ నాయక్‌కు ఎస్సై రంజిత్, రైటర్(కానిస్టేబుల్) విక్రమ్ ఫోన్ చేశారు. స్టేషన్‌కు వచ్చిన లక్ష్మణ్ నాయక్‌తో కేసు లోక్ అదాలత్‌లో పరిష్కారం కావలంటే రూ.50,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు, దానికి బాధితుడు ముడావత్ లక్ష్మణ్ రూ.30,000 ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. ఈ విషయం ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఎసిబి అధికారులు పోలీసులపై రెండు రోజులు నిఘా పెట్టారు. బాధితుడు రూ.30,000 ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఇద్దరికి కెమికల్ పరీక్ష నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. ఎస్సై ఎం. రంజిత్, కానిస్టేబుల్‌ను అరెస్టు చేసిన పోలీసులు నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు ఆదేశాల మేరకు ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు.

## ఉప్పల్ పీర్జాదిగూడ
# రామకృష్ణ నగర్ కాలనీలో దోమల బెడద

**రోగాలబారిన పడుతున్న ప్రజలు..పట్టించుకోనీ నాదుడే లేడు**

**నేషనల్ కన్స్యూమర్ రైట్స్ వైస్ చైర్మన్ వి. సునీత గౌడ్**

**హైదరాబాద్ ఏప్రిల్ 6 (వెలుతురు):** ఉప్పల్ పీర్జాదిగూడ మునిసిపల్ పరిధి లోని రామకృష్ణ నగర్ కాలనీలో గత కొన్ని నెలలుగా అసాధారణ రీతిలో దోమల బెడద తో ప్రజలు ఇబ్బందులకు గురి కావడమే రోగాలబారిన పడుతున్నారని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ వైస్ చైర్మన్ వి. సునీత గౌడ్ పేర్కొన్నారు. రామకృష్ణ నగర్ కాలనీలో గత కొన్ని నెలలుగా అసాధారణంగా అధిక సంఖ్యలో దోమలు రావడంతో లక్షలాది మంది నివాసితులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. రుతుపవన నెలల ముందు దోమలు ఒక సాధారణ దృగ్విషయం అయితే, వాటి సాంద్రత అసాధారణంగా పెరగడం వల్ల చాలా మంది పౌరులు మలేరియా, డెంగ్యూ మరియు చికున్‌గున్యా వంటి వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి ఆందోళన చెందుతున్నారు. పేరుకే పీర్జాదిగూడ ఉత్తమ మునిసిపాలిటి అని పేర్కొనడం తప్పఅది మొత్తం దోమల మునిసిపలిటిగా మారిందని విమర్శించారు. దోమల నివారణ కోసం మునిసిపల్ అధికారులకు,మునిసిపల్ మేయర్, స్థానిక కార్పొరేటర్, ఎంఎల్ఏలకు ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకొనే పాపాన పోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. దోమలనివారణ కోసం ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవ్వాలని సునీతా గౌడ్ విజ్ఞప్తి చేసారు.



## ఎంపీ అభ్యర్థి కొంపెల్లి మాధవీలతకు వై ప్లస్ సెక్యూరిటీ

**హైదరాబాద్ ఏప్రిల్ 6(వెలుతురు):** పార్లమెంటు ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో బీజేపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొంపెల్లి మాధవీలతకు వై ప్లస్ సెక్యూరిటీని కల్పించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సున్నితమైన ప్రాంతం కావడంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.వై ప్లస్ సెక్యూరిటీలో భాగంగా మాధవీలతకు 11 మంది భద్రత కల్పించనున్నారు. ఇందులో ఆరుగురు సీఆర్‌పీఎఫ్ పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ ఆమె వెంట నిత్యం పహారా కాస్తారు. మరో ఐదుగురు సాయుధలైన గార్డులు ఆమె నివాసం వద్ద సెక్యూరిటీగా ఉండనున్నారు.



## తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు
# తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన రాష్ట్ర రవాణా, రోడ్లు మరియు భవనముల శాఖ, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర ,అధికారులతో సమీక్ష**

**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు న్యూస్):** శనివారం వి సి మీటింగ్ హాల్ సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారి విజయేంద్ర జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి తాగునీటి సరఫరాపై మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయేంద్ర మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని తెలిపారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు .అవసరం ఉన్నా దగ్గర ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాలకు, వాటర్ వర్క్స్, గ్రామ పంచాయతీ పరిధిలో, మున్సిపల్ పరిధిలో టోల్ ఫ్రీ, కాల్ సెంటర్ నెంబర్లు ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని మండలాల పరిధిలో గల నివాస ప్రాంతాలకు సరిపడా నీటి నిలువలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్న అంశం మీ అందరికీ అవగాహన ఉండాలని, అవగాహన ఉంటే సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పరిష్కరించడాని వీలవుతుందని అన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, ఎక్కడైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దాలని, తాగునీటి వ్యవస్థకు ఇబ్బంది తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు సరి చూసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య



రాకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి నీటి కొరత లేదని అన్నారు . వేసవి కాలంలో నీటి వినియోగం పెరిగి త్రాగునీటి వనరులు తగ్గిపోతాయని, ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించమన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకై జిల్లా అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా తాగునీటి ఎద్దడి ఏర్పడితే నీటి సమస్యను పరిష్కరించడం కోసం జిల్లా పంచాయతీ కార్యాలయంలో కాల్ సెంటర్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అవసరం అయితే టాంకర్స్ ద్వారా కూడా నీటిని అందించడం జరుగుతుందనీ తెలిపారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని నివాస ప్రాంతాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ఎక్కడ నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరులకు మరమ్మతు పనులు జరిపిస్తామని అన్నారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్ కుమార్, డీపీఓ వెంకటయ్య,డీఆర్డీఏ పిడి సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్లు, వాటర్ వర్క్స్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై
# ఫైనల్ ఎస్టిమేషన్ నివేదికలు త్వరగా సమర్పించాలి

**- కలెక్టర్ గౌతమ్**

**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు న్యూస్):** శనివారం రోజున వీసీ మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య , ఇ ఇ, పి ఆర్, ఈ ఈ ఆర్ అండ్ బి, ఎం ఏ యు డి, ఆర్ డబ్ల్యు స్ ,ఈ డబ్ల్యూ ఐ డి సీ అధికారుల తో కలిసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మౌలిక వసతులు అవసరమైన పాఠశాలలను సందర్శించి నిర్వహించాల్సిన పనుల ఫైనల్ ఎస్టిమేషన్ ను రూపొందించి వెంటనే పంపాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్ మరమ్మతులు, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల పర్యవేక్షణ పనుల వ్యయ అంచనాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేసి పక్కాగా ప్రతిపాదన రూపొందించాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల పనులు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారానే పూర్తి చేయాలన్నారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఏ పాఠశాలలో ఏఏ పనులు చేపట్టాలో సంబంధిత



అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ రూపొందించుకోవాల్సిందిగా కోరారు. జిల్లాలో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు త్వరగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులలను కొన్నింటిని గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన పాఠశాలలను కూడా గుర్తించి త్వరగా నివేదిక సమర్పించాలన్నారు. మౌలిక వసతులకల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి, డిఆర్ డిఎ పిడి సాంబశివరరావు, మెప్మా అధికారి అనిల్ ,ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్ , ఈ డబ్ల్యూ ఐడిసీ, పంచాయతీ రాజ్ , ఏ ఎం ఓ రవీంద్ర రాజ్, టి ఎస్ ఈ డబ్ల్యూ ఓ డి సి, డిప్యూటీ ఈఈ బుగ్గయ్య , ఈఈ దుర్గ ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దొంగ పాస్‌పోర్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదు


**కెసిఆర్ వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం**

**హైదరాబాద్ ఏప్రిల్ 6 (వెలుతురు):** కరీంనగర్ పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం కాంట్రాక్టర్లను దోచుకుని రాజకీయం చేయడం లేదని విమర్శించారు. శనివారం గాంధీ భవన్ లో ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూదొంగ పాస్‌పోర్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదని కెసిఆర్ పై ఫైరయ్యారు.తెలంగాణలో ఇవాళ ఉన్న పరిస్థితికి కారణం కెసిఆరేనని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో కెసిఆర్ ను జనమే బొంద పెడతారన్నారు. రాష్ట్ర పరిస్థితిపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము కెసిఆర్‌కు లేదన్నారు. త్వరలో బిఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందని చెప్పారు. 25మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి ఉత్తమ్.

# సంపాదకీయం..

## బలమైన విపక్షం కూడా అవసరమే!

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడంలోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా... ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఎ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్‌గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్శణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహిం చలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీ ఆడింది ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోడీకి ఏర్పడింది. దీంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్ఎస్ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడింది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ద లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి. కాంగ్రెస్ ఈ అవకాశాలన్నీ వినియోగించు కోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. ఈ సమస్యలన్నీ ఎన్నికల ముందు చర్చించాల్సి ఉంది. అనేకానేక సమస్యలను ప్రస్తావించాల్సి ఉంది. విపక్షాలు కనీసం తమ ఎన్నికల ఎజెండాలో వీటిని పెట్టాలి. ప్రజలైనా ఆలోచన చేస్తారు. అప్పుడైన కొంత మేర అధికార బిజెపిలో కదలిక వస్తుందేమో చూడాలి.



## ఆ నీడ దారేది - ఈ నీటి జాడేది

నీరు లేక జీవుల దాహం తీరక
ఆ గొంతులు తడారిపోతున్నాయా !!

నీడ లేక అడుగులు బయటపడక
ఈ పాదములు కన్నీళ్ళు పెడుతున్నాయా !!

ఒళ్ళు మరచి ఒడిసిపట్టక వృథా చేయగ
కంటిపాప చూపులో కానగ ఆ నీటి జాడేది !!

నరుకుతూ నడుచుకుంటూ పరుగులు తీయగ
కనుచూపుమేరలో దారిపొడుగునా నీడ దారేది !!


అలసట తీర అడుగులు నిలువ నీడ దారేది
ఆ దాహం తీర ఈ గొంతు తడువ నీటి జాడేది !!

ఆ భవనములలో కాన నీడ జాడ కనబడెనా
ఇక భవిష్యత్తులో ఆ నీటి జాడ కనుమరుగేనా !!

కనులు తెరువక కనుల కన్నీళ్ళు కారిపోతుండెనా
మొక్కలు నాటక చుట్టూ కాలనీలు మగ్గిపోతుండెనా !!

నీడ దారి లేక ప్రగతి బాట ప్రయాణం నిలిచిపోయెనా
నీటి జాడ లేక మానవాళి మనుగడ ప్రశ్నార్థకమాయేనా !!!

- శ్రీతేజ కలం





- శశికాంత్ మెంచు
(91)789-316-9944

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి

శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని




స్పష్టంగా తెలుసు. ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది.దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

# పెన్షన్ పంపిణీలో నేతల రాజకీయాలు

రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాటికి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ 94 శాతం లబ్దిదారులకు అందజేశామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించి రూ.1,847.52 కోట్లు నగదును పింఛనుదారులకు అందజేశామన్నారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి పింఛనుదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు పింఛన్ల పంపిణీ పక్రియను 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు పింఛనుదార్లను తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడందారుణం.. ప్రతి అంశాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం అటు ఎన్‌డిఎ కూటమి, ఇటు వైఎస్ఆర్‌సిపిలకు నిత్యకృత్యంగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రజల ప్రయోజనాలు రక్షించాలి

తప్ప తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఈ విధంగా వాడుకోవడం తగని పని. మిగిలిన లబ్దిదార్లకు పింఛన్లు ఇంటివద్దనే అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నందున అప్పటి వరకు ఎన్నికల కోడ్ అమలులో వుంటుంది కనుక వచ్చే రెండు నెలల పింఛన్లు అందరు లబ్దిదార్లకు ఇంటివద్దనే అందజేసేందుకు నిర్ణయించాలి. అందుకు ఎన్నికల కమిషన్‌తో సహా ఏయే సంస్థల అనుమతులు, సమ్మతులు అవసరమో వాటిని ఇప్పుడే పొందాలి. పేదలు మళ్లీ మళ్లీ బాధలనుభవించే పరిస్థితి రాకూడదు. పింఛను తీసుకుందామని పండు ముదుసలులు మండుటెండల్లో క్యూ లైన్లలో నిలబడి ఆ సొమ్ము పొందకుండానే రాష్ట్రంలో ఏడుగురు తనువు చాలించడం అత్యంత విచారకరం. ప్రతి నెలా ఒకటో తారీఖున లబ్దిదార్ల ఇంటివద్దకే పింఛను సొమ్మును గడచిన నాలుగేళ్లకు పైగా గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్లు అందజేస్తూవున్నారు.

ఎన్నికల కోడ్ అమలులో వున్నందున వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయరాదంటూ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ రాష్ట్ర హైకోర్టు లో వ్యాజ్యం దాఖలు చేయడంతో ఈ సమస్య ముందుకొచ్చింది. పింఛను వలంటీర్లు కాకుండా ప్రభుత్వోద్యోగులే అందజేయాలని ఎన్నికల కమిషన్ మార్చి 30న ఉత్తర్వులిచ్చింది. సచివాలయ ఉద్యోగులతోనే వికలాంగులు, అనారోగ్యంతో వున్నవారు, వీల్‌ఛైర్‌కు పరిమితమైనవారు వగైరాలకు ఇంటివద్దనే అందజేస్తామని మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లి సొమ్ము తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగేళ్లకు పైగా ఇంటివద్దనే పింఛను పొందుతున్న పేదలు మండుటెండలో సచివాలయాలవద్ద రోజుల




తరబడి పడిగాపులు పడవలసిరావడం బాధాకరం. ఆ రెండు పార్టీల ప్రయోజనాల కోసం మంట రాజేసి వికలాంగులు, వృద్ధులు మహిళలను సమిధలు గావించడం దారుణం. గ్రామాల్లో సచివాలయ, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు, పట్టణాల్లో మునిసిపల్ ఇంకా ఇతర శాఖల ఉద్యోగులు తగినంత సంఖ్యలో ఉన్నారు. వారికి బాధ్యతనిచ్చి వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేసే స్కీం వర్కర్ల సహాయం తీసుకుంటే లబ్దిదార్ల ఇంటికి వెళ్లి పింఛన్లు ఒక్క రోజులోనే అందజేయవచ్చు. కానీ ప్రభుత్వం అలాగాకుండా కేవలం వికలాంగులు, రోగులకే ఇంటివద్ద పింఛనులనీ మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లవలసిందేనని నిర్ణయించింది. దాంతో వృద్ధులు ఎండల్లో కష్టాలు పడడం, కొందరు ఆసుపత్రులపాలు కాగా ఏడుగురు మరణించారు. ఆయా సచివాలయాల పరిధిలో చెల్లించవలసిన సొమ్ము కూడా సంబంధిత ఉద్యోగుల ఖాతాలకు సకాలంలో జమ కాకపోవడం, అయినచోట కూడా అవసరమైనంత కాకుండా కొంత కొరవ పడడం మరిన్ని ఇబ్బందులకు కారణమైంది. మొత్తంగా చూస్తే హైకోర్టు ఉత్తర్వులిచ్చిన వెంటనే తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నది స్పష్టం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదార్ల ఇంటివద్దకు చేర్చడం గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్ల ప్రధాన బాధ్యత. పథకాలకయ్యే ఖర్చు, వలంటీర్ల పారితోషికం అంతా సర్కారు ఖజానాదే. ప్రభుత్వాన్ని ఏ పార్టీ నడిపినా వలంటీర్ వ్యవస్థ తటస్థంగా, పక్షపాత రహితంగా ఉండాలి. కాని ప్రభుత్వం ఆది నుండీ వారిని రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం తగని పని. ప్రభుత్వంలో భాగమైన వలంటీర్ల వ్యవస్థను తటస్థంగా ఉంచేలా ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టడం అవసరం. రెండు ప్రధాన పక్షాలూ వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తా మనే చెబుతున్నాయి కనుక భవిష్యత్తులో అది పటిష్టంగా అమలు కావాలంటే తటస్థ స్వభావం ఒక తప్పనిసరి లక్షణంగా ఉండాలి.

# కాంగ్రెస్ సీటు కోసం నేతల్లో పోటీ

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది తేలలేదు. అలాగే లెఫ్ట్ పార్టీలకు కూడా పొత్తులో ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్దంగా లేదు. దీంతో ఇక్కడ పోటీ రసకందాయంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లా ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా? ఉండవా అన్న చర్చ సాగుతోంది. పొత్తులు ఉంటాయిన అనుకుంటున్నా సిపిఎం మాత్రం ఒంటిరి పోరు చేస్తోంది. తెలంగాణలో వామపక్షాల పరిస్థితి ముందుగొయ్యి.. వెనక్కొస్తే నుయ్యి అన్నట్లు తయారైంది. వామపక్షాలకు ఒంటిరిగా పోటీ చేస్తే సీట్లు దక్కవని తేలిపోయింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ ఏం చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నాయి వామపక్షాలు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా.. వామపక్షాల్లో క్లారిటీ కరువైంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటాయా? లేక విడిగా పోటీ చేస్తాయా అనే దానిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీలకు కొంతమేర బలముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ.. కాంగ్రెస్ పొత్తుపెట్టుకొనన్నాయి. కొత్తగూడెం నుంచి కూనం నేని సాంబశివరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. సీపీఐ కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అటు సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైంది. అప్పటినుంచి తటస్థంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే ఆపార్టీ నేత సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. అటు ఇండియా కూటమి.. ఇటు రాష్ట్రంలో పొత్తులో భాగంకావడంతో సీపీఐ మాత్రం 5 ఎంపీ సీట్లు ప్రతిపాదన పెట్టింది. సీపీఐ అభ్యర్థనకు కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ ఉండటంతో పక్కనపెట్టింది. అదే ఖమ్మం సీటుపై వామపక్షాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపాదనలు పెట్టి ఎంపీగా ఎన్నికయ్యారు. ఆతర్వాత పొత్తులో వివిధ పార్టీలకు మద్దతు తెలుపుతూ వస్తున్నారు. గతంతో పోలిస్తే ఉనికిని కోల్పోతున్నారు. అందుకే ఇతర పార్టీలు వామ పక్షాలకు సీట్లు




రోజులు గుడుస్తున్నా.. కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్తామని చెబుతున్నప్పటికీ.. వామ పక్షాలకు సీట్లు ఇచ్చే ఆలోచన మాత్రం చేయడం లేదు. గతంలో ఖమ్మం నుంచి సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇచ్చే విషయంలో ఆలోచిస్తున్నాయి. అయితే అటు సీపీఐ, ఇటు సీపీఎంకు చెందిన ఇద్దరు కార్యదర్శులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం.. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై స్తబ్దుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తుంది.



## శంకర్పల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా నర్సింలు

**శంకర్పల్లి ఏప్రిల్ 06 (వెలుతురు):** శంకర్పల్లి మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎల్లకొండ నర్సింలు ను శంకరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్ నియమించారు. నియామక పత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేఏస్ రత్నం చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఏస్ రత్నం మాట్లాడుతూ గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎల్లకొండ నర్సింలు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ఇంటింటికి విస్తృతంగా ప్రచారం నిర్వహించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ కొలను ప్రతాపరెడ్డి, శంకర్పల్లి మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, నేషనల్ కౌన్సిల్ మాజీ మెంబర్ ఎల్ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బసగాళ్ల రాములు గౌడ్, శంకరపల్లి బిజెపి మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, చేవెళ్ల అసెంబ్లీ కో కన్వీనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి...

**మేడిపల్లి వెలుతురు:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం వరంగల్ హైవే నారపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లిలో నివాసముండే సాయి గణేష్ (20), తండ్రీ సూరజ్ అనురాగ్ యూనివర్సిటీ లో బీటెక్ 3 వ సంవత్సరం చదువుతున్నాడు. బైక్ పై



కాలేజీ కి వెళ్తున్న సమయంలో వరంగల్ హైవే నారపల్లి నందనవనం రాగానే లారీని ఓవర్టేక్ చేయబోయి స్కిడ్ అయ్యి లారీ కింద పడి సాయి గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేస్తూనమ్మన్నారు.

## తుక్కుగూడ జనజాతర సభకు తరలిన వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు..

**శేర్లింగంపల్లి, వెలుతురు:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సూచనలతో శనివారం తుక్కుగూడ జన జాతర సభకు నియోజకవర్గ నాయకులు ఉప్పల విద్యా కల్పన ఏకాంత గౌడ్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏకాంత్ గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను తెలంగాణ గడ్డ నుంచే



ప్రకటించడం గర్వకారణం అన్నారు. జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి సమా ఇంద్రపాల్ రెడ్డి రాజీనామా

**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సమా ఇంద్రపాల్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు 2018 నుంచి అయన పార్టీలో వివిధ హెూదాలో పని చేస్తున్నారు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకోసం ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజయంలో తాను ఎంతో కీలక పాత్ర పోషించినట్లు ఇంద్రపాల్ రెడ్డి తెలియచేసారు తన వ్యక్తి గత కారణాలతో పార్టీకి రాజీనామా చేస్తునట్టు తెలిపారు.



# నారాయణ స్కూల్‌ను వెంటనే సీజ్ చేయాలి

**అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్లు ఎలా తీసుకుంటారు**

**నిద్ర వ్యవస్థలో జిల్లా విద్యాధికారులు**

**పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ డిమాండ్**

**వికారాబాద్ జిల్లా (వెలుతురు న్యూస్):** స్థానిక తాండూరు పట్టణంలోని శివాజీ చౌక్ దగ్గర గల నారాయణ స్కూల్ కు ఎటువంటి అనుమతులు లేకుండా 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు తరగతులు నడుపుతూ ఉన్నారు అని పిడిఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌లి తెలియ చేయడం జరిగింది. ఎటువంటి అనుమతులు లేకుండా 8 వ తగతి నుండి 10 వ తరగతి




వరకు నడుపుతూ, పెద్ద ఎత్తున ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న నారాయణ స్కూల్ పైన చట్టపరమైన తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా స్కూల్ నడుస్తున్నప్పటికీ విద్యాధికారులకు తెలిసి కూడా ఎందుకు మౌనంగా ఉన్నారని? ప్రశ్నించడం జరిగింది. అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే 2024-25 సంవత్సరానికి అడ్మిషన్లు ఎలా ప్రారంభించారని అని తెలియజేయడం జరిగింది. ఇది పూర్తిగా విద్య హక్కులను కాలరాయడమేనని దీనిపైన హ్యూమన్ రైట్స్‌లో పిటిషన్ దాఖలు చేస్తామని తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేదంటే PDSU వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో త్వరలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని , జిల్లా వ్యాప్తంగా విద్యాధికారుల ఆఫీసులను ముట్టడిస్తామని తెలియ జేయడం జరిగింది.

## తుక్కుగూడ జన జాతర సభకు భారీగా తరలివెళ్లిన శేర్లింగంపల్లి కాంగ్రెస్ శ్రేణులు..

**అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యం..**

**మాట ఇచ్చాం..చేసి చూపిస్తాం....**

**రానున్న ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం..**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..**

**బహిరంగ సభకు బస్సులను జెండా ఊపి ప్రారంభించిన చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి**

**శేర్లింగంపల్లి, వెలుతురు:** ఏఐసీసీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను తుక్కుగుడా రాజీవ్ గాంధీ ప్రాంగణంలో జరిగే జన జాతర సభలో ప్రకటించనున్న నేపథ్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి సభకు బయలుదేరుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డ నుంచి రాహుల్ గాంధీ నేడు దేశ స్థితిగతులను మార్చేందుకు ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ గడ్డ నుంచే పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించడం చాలా గర్వకారణం అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతూ శేరిలింగంపల్లి




నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షల వైద్యసేవలు వంటి పథకాలు పేదల జీవితాల్లో ఆర్థిక వేసులుబాటును కల్పిస్తున్నామని, నేడు ప్రకటిస్తున్న పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం వచ్చాక తొలిసారి కాంగ్రెస్ అధినాయకత్వం ఈ సభకు హాజరవడంతో కార్యకర్తలు, నాయకులు వేల సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జనజాతర సభకు భారీగా తరలివెళ్లిన కూకట్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు...

**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన కోటంరెడ్డి వినయ్ రెడ్డి, బండి రమేష్**

**కూకట్‌పల్లి, వెలుతురు:** ఏఐసీసీ అగ్ర నాయకులు తుక్కుగూడ సభ వేదికగా జాతీయ మ్యానిఫెస్టోను ప్రకటించనున్న నేపథ్యంలో తుక్కుగూడ "జన జాతర" భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో తరలివెళ్లారు. నియోజకవర్గంలోని కైతలాపూర్ నుంచి కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సుమారు 100 బస్సులు బయలుదేరాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్



అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు భారీ ఎత్తున తరలి వెల్లారు.

## తుక్కుగూడ సభకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు..

**శేర్లింగంపల్లి వెలుతురు:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తుక్కుగూడ జన జాతర సభకు శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, మోజెస్, యాదగిరి, వాలి నాగేశ్వరరావు, భిక్షపతి, సన్యాసి రావు, జనయ్య, రవీందర్, బాలస్వామి సాగర్, సంపత్, రమేష్, నరేందర్, విజయ్, ఆశిష్, ఎస్.రమేష్, శివ గౌడ్, విజయమ్మ, పి.లీలా, రోహిణి, అంజమ్మ, హారతి, మమత, చంద్రకళ, శాంతమ్మ, సునీత, శిరీష తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ప్రొఫెసర్ కొరని రవీందర్ పుట్టినరోజు వేడుకలు

**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ కు చెందిన ప్రొఫెసర్ కొరని రవీందర్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో లో కొరని రవీందర్ చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపిన వారిలోధర్మ రెడ్డి సాయి గౌడ్ శ్రవణ్ దేవదాస్ ముజమిళ్ చెన్నయ్య తదితరులు పాలుగోన్నారు.




## జన జాతర సభకు కదిలిన కాంగ్రెస్ దండు..

**మేడిపల్లి వెలుతురు:**
అవినీతి బీజేపీ ప్రభుత్వం పైటిపిసిసి ఆధ్వర్యంలో సమర శంఖం పూరిస్తూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర సభకు మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని బోడుప్పల్, పీర్జాదిగూడ,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లు, మేడ్చల్,ఘట్కేసర్, నాగారం, దమ్మాయిగూడ,తుమకుంట,గుండ్ల పోచంపల్లి, ఘట్కేసర్, షామీర్పేట్, కీసర,మూడు చింతలపల్లి మండలాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు,ఏ బి బ్లాక్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్,మైనార్టీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మహిళా సేవాదళ్ లతో పాటు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి తరలి వెళ్లారు.

## ఘనంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**వృద్ధులకు, చిన్నారులకు పండ్లు పంపిణీ...**
**కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం పృద్వి..**

**కూకట్‌పల్లి, వెలుతురు:**
మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు



గంధం పృద్వి ఘనంగా శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి హర్షవర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పృథ్వీ ఆధ్వర్యంలో అనాధాశ్రమంలోని వృద్ధులకు, చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా వృద్ధులు ఆశీర్వదించారు. అనంతరం అనాధాశ్రమంలోని వృద్ధులు, చిన్నారులచే కేక్ కట్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, రమేష్ ఆంజనేయులు చౌదరి సందీప్, రమాకాంత్ పూర్ణ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 06:** మెదక్ జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్.. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం పెద్ద శంకరంపేటలో బిజెపి కార్యాలయం వద్ద ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ కార్యాలయం వద్ద బిజెపి పార్టీ జెండాను ఎగురవేశారు.. అనంతరం మాట్లాడుతూ బిజెపితోనే






సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400కు పైగా పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుని బిజెపి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ.. మాజీ సర్పంచులు.. నాయకులు. వడితే సుభాష్.. సూర్య ప్రకాష్ అశోక్ శ్రీశైలం బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ సంగమేశ్వర్.. బొగడాల కృష్ణ.. అనిల్.. ఆయా గ్రామాల నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## శంకర్‌పల్లి - వికారాబాద్
# గుంతల రోడ్డుకు మోక్షం ఎప్పుడో


**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**
**ప్రజల సమస్యలు గాలికి వదిలేసి,సొంత ప్రయోజనాల దిశగా రాజకీయ నాయకులు**

**శంకర్‌పల్లి ఎప్రిల్ 06 (వెలుతురు):**
శంకర్‌పల్లి నుండి వికారాబాద్ మరియు మోమిన్పేట్ వెళ్లే రోడ్డు గుంతల మయమై, ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు గానీ, రాజకీయ నాయకులు గాని ఏమాత్రం పట్టించుకోక పోవడం సిగ్గుచేటు. మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామ శివారు నుండి మైతాప్ ఖాన్ గూడ వరకు రోడ్డు పూర్తిగా అడుగడుగున గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు వెంబడి ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ఈ గుంతలమైన రోడ్డులో ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. కొన్నిసార్లు ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. రోజు వందలాది మంది ప్రయాణించే ఈ రోడ్డును అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోకపోవడం విడ్డూరం. శంకర్ పల్లి నుండి వికారాబాద్ మరియు మోమిన్ పెట్ వైపు వెళ్లాలంటే ఈ రోడ్డు ఒకటే మార్గం. ఏళ్లు గడుస్తున్నాయి తప్ప ఈ రోడ్డును బాగు చేసే నాధుడు లేడు. ఈ గుంతలమయమైన రోడ్డును పట్టించుకోవాల్సిన ఆర్ అండ్ బి అధికారులు మరియు రాజకీయ నాయకులు పట్టించుకోపోవడం ఎంతవరకు సమంజసమో మరి వారికే తెలియాలి. నిత్యం వందల మందిని గమ్యస్థానాలకు చేర్చే ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, ముఖ్యంగా రైతులు తమ పంటలను హైదరాబాదులోని మార్కెట్ కు చేర్చాలంటే



ఇదే రోడ్డు గుండా వెళ్ళవలసి ఉంటుంది. ఈ గుంతలమైన రోడ్డులో రైతులు తమ పంటలను తీసుకెళ్లాలంటేనే ఒనికి పోతున్నారు. ఇప్పటికే కూరగాయలను తీసుకెళ్తున్న వాహనాలు ఎన్నోసార్లు ప్రమాదాలకు గురి కావడం జరిగింది. వాహనాలతో పాటు రైతులు తాము పండించిన కూరగాయలను కూడా నష్టపోయిన పరిస్థితులు ఉన్నాయి. నిత్యం ఈ దారిగుండని వెళ్తున్న రాజకీయ నాయకులకు ఈ గుంతల మయమైన రోడ్డు కనిపించక పోవడం కోసమెరుపు. ఓట్లు వేసే వరకు ప్రజలను దేవుళ్లు అనే నాయకులు, గెలిచాక అదే ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు.

ఈ గుంతలమైన రోడ్డు పరిస్థితి చూస్తూ ఉంటే ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్రలో ఉన్నట్టు అనిపిస్తుంది. నిత్యం ప్రజలు ప్రయాణం సాగించే రోడ్లను ఎప్పటికప్పుడు పరిశీలీస్తూ, గుంతల మయమైన రోడ్లను మరమ్మత్తులు చేయవలసిన ఆర్ అండ్ బి అధికారులు, తమకు ఏమాత్రం సంబంధం లేదన్నట్టు ఈ గుంతలమైన రోడ్డును గాలికి వదిలేయడం వారి పనికి నిదర్శనం. నెలలు కాదు సంవత్సరం కాదు ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు గుంతల మయంగానే ఉంటుంది... అదే గుంతలమైన రోడ్డులో నిత్యం ప్రజలు, ఆర్టీసీ బస్సులు మరియు రైతులు ప్రయాణం కొనసాగిస్తూ ప్రమాదాలు గురైనప్పటికీ, ఎన్నిసార్లు ప్రయాణికులు మరియు స్థానికులు ఎమ్మెల్యేలకు, రాజకీయ నాయకులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. ఓట్లేసి గెలిపించిన ప్రజల సమస్యలు పట్టించుకోవాల్సిన నాయకులు, ప్రజల సమస్యలను గాలికి వదిలేసి వారి సొంత ప్రయోజనం దిశగా అడుగులు వేయడం బాధాకరం. శంకర్ పల్లి నుండి వికారాబాద్ మరియు మోమిన్ పెట్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు డ్రైవర్లు గాని, నిత్యం కూరగాయలను ఈ రోడ్డు గుండా తరలించే రైతులను గాని అడిగితే తెలుస్తుంది ఈ గుంతల మాయమైన రోడ్లో ప్రయాణం ఏ విధంగా ఉంటుందో అని. ఏదో ఒకచోట ఒకటి రెండు గుంతలు ఉంటే చూసి వాహనం నడపవచ్చు, కానీ ఈ రోడ్డు మహాలింగాపురం గ్రామ శివారు నుండి మైతాఫ్ ఖాన్ గూడ వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మీరా పూర్తిగా గుంతలే. కొన్నిసార్లు గుంతలలో పడి వాహనాలు బ్రేక్ డౌన్ ఆయన సందర్భాలు ఉన్నాయి. ప్రజలను ఓట్ల కోసం తప్ప, వారి సమస్యలను ఏమాత్రం పట్టించుకోని స్థానిక రాజకీయ నాయకులు. ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు పార్టీలు మారుతున్నారు కానీ ఈ గుంతలమైన రోడ్డు మాత్రం మారడం లేదు. ఎన్నిసార్లు ఈ గుంతలమైన రోడ్డు పరిస్థితి గురించి పత్రికల్లో ప్రచురించినప్పటికీ అటు ఆర్ అండ్ బి అధికారుల నుంచి గాని, ఇటు రాజకీయ నాయకుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి ఈ గుంతలమైన రోడ్డుకు తగిన విధంగా శాశ్వత మరమ్మత్తులు చేయాల్సిందిగా వాహనదారులు స్థానికులు కోరుతున్నారు.





## ప్రమాదాలకు నిలయంగా శంకర్‌పల్లి పర్వేద రోడ్డు...

**రోజుకో ప్రమాదం అయితే చావు లేకపోతే అవిటిగా మారుతున్న జనాలు**
**రోడ్డున పడుతున్న కుటుంబాలు.**
**ప్రభుత్వ అధికారుల చర్యలు మాత్రం శూన్యం.**
**ప్రజల ప్రాణాలు అంటే పట్టింపు లేని అధికారులు.**

**శంకర్ పల్లి ఏప్రిల్ 06(వెలుతురు) :**
శంకర్పల్లి నుంచి పర్వేద, మాసాని గూడ వెళ్లే రోడ్డు చాలా ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహన దారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. ఏ సమయంలో ఏ వాహనం వచ్చి గుద్దేసి వెళ్తుందో అని భయపడుతూ ప్రయాణం చేస్తున్నారు. తప్పు ఎవరిది అయినా ప్రమాదం తప్పనిసరి అయింది. సరైన సూచిక బోర్డ్ లు లేనందున మూలమలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అధికారుల అసమర్థత వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఎన్నో అమాయక ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. గత వారం రోజుల నుంచి మూడు ప్రమాదాలు జరిగాయి అంటే అర్థం చేసుకోవచ్చు ఈ రోడ్డు ఎంత ప్రమాదమో అని. ఆర్ అండ్ బీ అధికారులు ఇప్పటికీ అయిన స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలి అని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జన జాతర సభ జైత్ర యాత్రకు నాంది...

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ జన జాతర సభ జైత్ర యాత్రకు నాంది అని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. శనివారం తుక్కుగూడ జనజాతర సభకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు సుమారు 1000 మందికి పైగా తరలి వెళ్లారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కైతలపూర్ నుంచి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు 100 బస్సులు జన జాతర సభకు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం బస్సులకు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ సభలో భారత కాంగ్రెస్ రూపొందించిన ఎన్నికల పాంచ్ న్యాయ్ గ్యారంటీలకు సంబంధించి మేనిఫెస్టో తెలుగు ప్రతిని విడుదల చేయడంతో పాటు కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పనుల కార్యాచరణను ప్రకటించారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఇచ్చే భరోసాను ఈ వేదిక నుంచే కాంగ్రెస్ అధినాయకత్వం విడుదల చేయడం




హర్షణీయమని అన్నారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేశారన్నారు. ఎన్నికల మేనిఫెస్టో విడుదల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు దేశం ఆశ్చర్యపోయేలా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు నిర్వహించుకొని కాంగ్రెస్ శ్రేణులు అంతా కదం తొక్కుతూ పెద్ద ఎత్తున తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేశారన్నారు. మన దేశ భవిష్యత్తుకు ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమైన లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డమీద నుంచి జాతీయ కాంగ్రెస్ పార్టీ జంగ్ సైరన్ మోగించనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ మండలంలో ఘనంగా బీజేపీ 44వ ఆవిర్బవా దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరణ చేసిన బీజేపీ న్యాల్ కల్ మండల అధ్యక్షుడు ఓంకార్**

**జహీరాబాద్, 06 ఏప్రిల్, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలంలోని భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్బవా దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ న్యాల్ కల్ మండలం అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో గంగ్వర్ చౌరస్తా లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆవిర్భావము చేసి ఇప్పటికి 44 సంవత్సరం పూర్తి చేసుకుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు తీసుకోని వచ్చారని పేర్కొన్నారు. అందులో ఆర్టికల్ 370, త్రిబుల్ తలాక్, అయోధ్యలో బాల రాముడు ప్రస్థాపన ఇంక అనేక కార్యక్రమలు చేసే లక్ష్యంతో ముందు పోవడం జరుగుతున్నాదని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ కు అత్యధిక మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మల్లేష్, రాహుల్, పలింకార్, శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి,కిషన్, మోర్చా మండలం అధ్యక్షులు కాశినాథ్, నాయకులు పూర్మా శ్రీనివాస్ రెడ్డి, మర్రి శ్రీనివాస్



రెడ్డి, సిద్ద రెడ్డి, నర్సింహా, దత్తు, ఉప్పరి మల్లేష్, జనార్దన్ రెడ్డి, ప్రభు, భీమ్, యాదవ్, గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా భాజాపా ఆవిర్భావ వేడుకలు

**కూకట్‌పల్లి, వెలుతురు:**
భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరై కమలం జెండాను ఎగురవేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న స్థాపించిన భారతీయ జనతా పార్టీ అనేక ఒడిదుడుకులకు నిలబడి నేడు దేశంలోనే అతిపెద్ద జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, వాజపేయి, అద్వానీ వంటి మహనీయులు చూపిన మార్గంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా దేశం కోసం, ధర్మం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్న బిజెపి కార్యకర్తలు, అభిమానులు మద్దతుదారులు ఉండడం నిజంగా గర్వించదగ్గ విషయమని అన్నారు.

దేశంలోని 140 కోట్ల మంది భారతీయుల కలలను



బీజేపీ సాకారం చేసిందని, యువత ఆకాంక్షలను నెరవేర్చగల ఏకైక పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు.

సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ బిజెపి నినాదానమని, నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశ వృద్ధి రేటు పెరిగిందని, ప్రపంచ దేశాలు సైతం మోది నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, అయోధ్య రామమందిర నిర్మాణం, త్రిపుల్ తలాఖ్, ఆర్టికల్ 370 వంటి సాహసోపేతమైన నిర్ణయాలు మోది సారధ్యంలో సాకారమైయ్యాయని అన్నారు. మరిన్ని కీలక బిల్లులు ఆమోదం పొందేందుకు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 400 పై చిలుకు సీట్లు అందించి ఘన విజయాన్ని బిజెపికి అందించాలని కమలం పువ్వు గుర్తుకే ఓటేసి మరోసారి మోదిని ప్రధానిని చేయాలని, భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు కాంతారావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, భగవంత్ రెడ్డి, చలపతిరావు, రాము,అనీల్, సంతోష్, అర్జున్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌ని భారీ మెజారిటీతో

# గెలిపించుకుంటాం: వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

**కూకట్‌పల్లి, వెలుతురు:**
మల్కాజిగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో బిజెపి నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈటెల రాజేందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈటెల రాజేందర్ వ్యక్తిత్వం చాలా గొప్పది అన్నారు. మనం ఇంటికి వెళ్తే తిన్నామా లేదా అని అడిగే వ్యక్తి%ొా% అలాంటి వ్యక్తి మన ఎంపీగా అవకాశమిస్తే మనల్ని ఎలా చూసుకుంటారో మనకే అర్థం అవుతుందని అన్నారు. మన పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా కూకట్ పల్లి అసెంబ్లీ నుండే అత్యధిక మెజారిటీని అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించి కమలం పువ్వుకు ఓటు వేసేలా అభ్యర్థించాలని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే ఈటెల రాజేందర్ ను గెలిపించాలని కోరారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ గాలి ఎలా వేస్తుందో తెలంగాణ రాష్ట్రంలో కూడా అదే వినిపిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో 12 పైగా ఎంపీ స్థానాలను బీజేపీ పార్టీ



కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నారే తప్ప వారి బాగోగులు చూసుకోవడం లేదు అని విమర్శించారు. అందుకే తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా మరోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ అవ్వాలని ఆకాంక్షిస్తున్నారని తెలియజేశారు. అనంతరం మిస్డ్ కాల్ క్యాంపెయిన్‌ని ప్రారంభించారు. ఈటెల రాజేందర్‌కు మద్దతుగా 7997006488 నంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## జహీరాబాద్‌లో పార్లమెంట్

# ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశం

**కాంగ్రెస్ పార్టీ వారు అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపించారు**

**హామీలు ఇచ్చి మోసాలు చేసిన కాంగ్రెస్ వారి పై పోలీస్ స్టేషన్ లో కేసులు పెట్టాలి**

**కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు అన్ని మోసం**

**బీబీ పాటిల్ ను రెండు సార్లు ఎంపీగా గెలిపిస్తే..తల్లి పాలు తాగి రొమ్ము మీద గుద్ది పోయాడు**

**బీబీ పాటిల్ బీఆర్ఎస్ లీడర్లను కొంటున్నాడు**

**బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఉసురు పోసుకొంది**

**మండిపడ్డా మాజీ మంత్రి హరీష్ రావు**

**జహీరాబాద్, 06 ఏప్రిల్ వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ , టి ఎస్ ఐ డి సి మాజీ చైర్మన్ తన్వీర్, రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ బీబీ పాటిల్ ను రెండు సార్లు ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు దొంగ హామీలు ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిందని అన్నారు. గ్రామ స్థాయి నాయకులు ఈ ఎన్నికలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహకంగా ఉపయోంగిచుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, రైతుబిడ్డగా మీ కష్టనష్టాలు తెలుసని, కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీ కుటుంబ సభ్యునిగా ఉంటానని తెలిపారు. పార్లమెంట్ లో మీ గొంతు వినిపిస్తానాని ఆయన అన్నారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పద్దెనిమిది ఏళ్లు నిండిన చెల్లెళ్లకు, అక్కలకు పదివేల చొప్పున బకాయి పడిందని ఆరోపించారు. వృద్ధులు, ఆసరా లబ్ధిదారులకు నాలుగు వేల పెన్షన్ అమలు చేశాక ఓటు అడిగేందుకు రావాలని సవాల్ విసిరారు. ఓట్ల ముందు ఒక మాట కోట్ల తర్వాత మరో మాట అన్నట్లు కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో కాలం గడుపుతోందని అన్నారు. జహీరాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎంపీగా గెలిపిస్తే బీబీ పాటిల్ తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్టు బీజేపీలో చేరాడని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో తల్లిపాలు తాగి మోసం చేసే బీబీ పాటిల్ ను మూడో స్థానానికి పరిమితం చేసి జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపించాలని గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేను అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాలి అంటే మీరు బీఆర్ఎస్ పార్టీని, ప్రశించే గొంతును గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు జెడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్ లు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు,ఆత్మ చైర్మన్ మరియు డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్మరియు గ్రామ కో ఆర్డినెటర్లు మండల పార్టీ( అనుబంధ సంఘాలు యువత, మహిళ, మైనారిటీ, ఎస్సి, ఎస్టీ కార్మిక, బీసీ, విద్యార్థి సోషల్ మీడియా) అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు తాజా మాజీ సర్పంచులు,తాజా మాజీ ఉప సర్పంచులు, పి ఏ సి ఎస్ చైర్మన్లు మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు గ్రామ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు వార్డు మెంబర్లు, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్ వెలుతురు ఏప్రిల్ 06:**
భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బిజెపి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన తరువాత గ్రామంలోని సీనియర్ నాయకులు దేవరకొండ సత్యనారాయణ. ఒగ్గు మల్లేశం. లోడే బిక్షం గౌడ్. జామలా పూర్ జహంగీర్ గార్లను సాల్వతో సత్కరించడం జరిగింది.

అనంతరం టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు అందరు టిఫిన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 15వ బూత్ అధ్యక్షులు బాతరాజు ఇస్తారి 16వ బూత్ అధ్యక్షులు కేశెట్టి శ్రీనివాస్ 17వ బూత్ అధ్యక్షులు చేగురి లింగస్వామి.బాతరాజు కృష్ణ కేశెట్టి



సతీష్.లడే మహేష్. బాతరాజు మైసయ్య బాలగోని పాండు కొండ మురళి బాతరాజు శివ. యాట మహేష్.కొండ మురళి బాతరాజు శివ గంజి కుమార్ బాతరాజు సాయి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## 44వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటే మొగులయ్య**

**వెలుతురు న్యూస్ రామన్నపేట:**
యాదాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ రెండు సీట్లతో మొదలై ప్రపంచంలో అతిపెద్ద పార్టీ గా అవతరించింది. రామన్నపేట పట్టణంలోని 30, 31వ బూతులలో భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం టిఫిన్ బైటేక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకరకంటి మొగులయ్య పాల్గొని మార్గదర్శనం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ ముగ్గు నరసింహ బూత్ అధ్యక్షులు గట్కు శ్రీనివాస్, పేడం శ్రీనివాస్, బండ మధుకర్ రెడ్డి మండల కార్యదర్శి బట్టే రమేష్, శనగొండ మల్లికార్జున చారి, కాలేరు హరికృష్ణ, ముత్యాల స్వామి, సుర్వి చంద్రశేఖర్, దావూను అజయ్, భైరబోయేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ నియోజకవర్గంలో

# బీఆర్ఎస్‌కు భారీ షాక్

**బీజేపీలో చేరిన మొగుడంపల్లి జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి**

**బిజెపితోనే అభివృద్ధి సాధ్యం... కాంగ్రెస్‌ది ప్రజావ్యతిరేక పాలన**

**జహీరాబాద్, 06 ఏప్రిల్ వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం జడ్పీటీసీ అరుణ మోహన్ రెడ్డి మొగుడం పల్లి సర్పంచ్ పట్లోళ్ల సుగుణమ్మ తో కలసి బిఆర్ఎస్ కు రాజీనామా చేసి ఎంపీ బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. దీంతో మొగుడంపల్లిలో బిఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. శనివారం



హైదరాబాద్ లో బీజేపీ నాయకులు ఉమాకాంత్ పాటిల్ , గోవర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి లో చేరారు. బీబీ పాటిల్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ బిబి పాటిల్ మాట్లాడుతూ బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. దేశంలో మోడీ వేవ్ నడుస్తుందని, మూడోసారి ప్రధానిగా మోడీ అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను అవలంభిస్తోందని, దేశంలో, తెలంగాణ లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు. జహీరాబాద్ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేసి మోడీకి బహుమతిగా ఇద్దామని తెలిపారు. జహీరాబాద్ లో బిజెపి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, జగదీశ్వర్ పటేల్, తదితరులు ఉన్నారు.

## రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొనడం అభినందనీయం

**- జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 06:**



కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేస్తామని పేర్కొనడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఎస్సీ,ఎస్టీ,బీసీ ఇతర రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతానికి మించి ఉండరాదని రాజ్యాంగంలో ఉందని, రాజ్యాంగాన్ని సవరించి అయినా సరే 50 శాతం పరిమితి ఎత్తివేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొనడం అభినందనీయమని అన్నారు.ప్రస్తుతం దేశ జనాభాలో 60 శాతానికి పైగా బీసీలు ఉన్నారని కానీ కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు బీసీలకు అమలవుతున్నాయని అన్నారు.రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేయడం వల్ల బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా బీసీల కులగణన ద్వారా కూడా బీసీల యొక్క సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని అన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జమ్ము కాశ్మీర్ రాష్ట్ర భారతీయ జనతా అధ్యక్షుడు రవీంద్ర రైనాని కలిసిన మాధురి ఆనంద్**

**అమీన్పూర్ వెలుతురు ఏప్రిల్ 06:**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ సందర్భంగా జమ్ములో ఉన్న జమ్ము కాశ్మీర్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆఫీసు సందర్శించడం, రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర రైనా గారిని కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా ఇన్చార్జ్ డాక్టర్ ప్రదీప్ మరియు సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ స్థితిగతులు, పార్టీ యొక్క పురోగతిని చర్చించడం జరిగింది. మాధురి ఆనంద్ అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు





# దయా హృదయుడు సమ్మిగౌడ్

**నిరుపేద వ్యక్తి శవానికి అంత్యక్రియలు**

**దహన సంస్కారాలు చేయలేని స్థితిలో కుటుంబం**

**ఆపన్నహస్తం ఇచ్చిన సమ్మిగౌడ్ ఫౌండేషన్**

**కేసముద్రం వెలుతురు మండలం:** కేసముద్రం విలెజ్ ఎన్టీఆర్ నగర్ రోడ్డు ప్రమాదం జరిగితే పక్కన నుంచి చూసి చూడనట్లు వెళ్లే రోజులివి.. ఎదుటివారు ఇబ్బందుల్లో ఉంటే సమస్య తీర్చడం కాకుండా చూసి సంతోషించేవారే ఎక్కువ. మానవత్వం మాయమైపోతున్న రోజులివి. కాఠిన్యం, కర్కశత్వం పెచ్చుమీరుతున్న కాలమిది. కాని ఇక్కడ ఆపద ఉందంటే చాలు అరక్షణంలో వాలిపోతూ ఎందరో అభాగ్యుల పాలిట పెన్నిధిగా మారారు.. నిరుపేదలకు చేయూతగా నిలుస్తున్నారు దయా హృదయుడుచిలువేరు సమ్మిగౌడ్. శనివారం ఓ పేదింటి పెద్దాయన చనిపోతే అంత్యక్రియలకు డబ్బులు లేని పరిస్థితుల్లో కుటుంబం ఉంటే.. నేనున్నానంటూ తానే ముందుండి కార్యక్రమాలు నడిపించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నాడు సమ్మిగౌడ్. కేసముద్రం మండల కేంద్ర శివారు కేసముద్రం విలేజీలో ఎన్టీఆర్‌నగర్‌కాలనీకి చెందిన పల్లకొండ సమ్మయ్య(62) శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. సమ్మయ్య భార్య చిలుకమ్మ గత రెండేళ్ల క్రితం కరోనాతో మరణించారు. సమ్మయ్య - చిలుకమ్మలకు ఇద్దరు కుమారులు వీరన్న, మహేష్‌లకు ఎలాంటి ఆధారం లేదు. సమ్మయ్య అంత్యక్రియలు నిర్వహించడానికి చిల్లిగవ్వలేదు. సమ్మయ్య శవాన్ని అనాథ శవంలా రోడ్డుపై వేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఎన్టీఆర్‌నగర్‌కాలనీవాసులు సమ్మిగౌడ్ ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య సమ్మయ్య శవానికి దగ్గర ఉండి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నరసయ్య, గండి వీరేందర్‌గౌడ్, కత్తెర శాల శ్రీనివాస్, జయరాజ్, రాజ్‌కుమార్, మర్రి మహేందర్, ఆలకుంట రవి, మాదగాని శ్రీను, ఉపేందర్, గుప్త నాగయ్య, ఎనిమామల ప్రవీణ్, యాలకుంట ప్రశాంత్, ఎస్‌కే.పాషా, ఆలకుంట రజిత తదతరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ బలోపేతంపై చర్చ

**మక్తల్, వెలుతురు ఏప్రిల్ 06:**
శనివారం రోజున భారతీయ జనతా మహాద్వార్ గ్రామము, మక్తల్, మండలం బూత్ నంబర్ 143, 144 తంగిడి గ్రామము కృష్ణా మండల్ పోలింగ్ బూత్ నంబర్ 78, 79 ఓబులాపురం, గ్రామము. మాగనూరు, మండల్. పోలింగ్ బూత్ నంబర్ 143, 144 మక్తల్ అసెంబ్లీ, మహబూబ్నగర్. పార్లమెంట్ బీజేపీ జెండా ఎగరవేసి కార్యకర్తలమందరము టిఫిన్ బయటకు చేశాము బూత్ నెంబర్.104, 144 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు కార్యకర్తలు అందరు కలిసి టిఫిన్ పై చర్చ





సమావేశంలో పాల్గొన్నడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీని బలోపేతం చేయడానికి పలు అంశాలపై చేర్చడం జరిగింది. తంగిడి గ్రామము కృష్ణా మండల్, పోలింగ్ బూత్, నంబర్ 78, 79ఓబులాపురం, గ్రామము. మాగనూరు, మండల్. పోలింగ్ బూత్ నంబర్143, 144 మక్తల్ అసెంబ్లీ, మహబూబ్నగర్. పార్లమెంట్ బీజేపీ జెండా ఎగరవేసి కార్యకర్తలమందరము టిఫిన్ బయటకు చేశాము. బిజెపి పార్టీ 44వ.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు కార్యకర్తలు అందరు కలిసి టిఫిన్ పై చర్చ సమావేశంలో పాల్గొన్నడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీని బలోపేతం చేయడానికి పలు అంశాలపై చేర్చడం జరిగింది

# రాజకీయ లబ్ధి కోసమే లక్షల ఎకరాలను ఎండబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి**

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్ 06:**
రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చుక్కలు చూపిస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ కుంటి సాకులు చెప్పి రైతులకు సాగునీరు విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 3 వందల పిల్లర్లలో ఒకటో రెండో పిల్లర్లు కుంగితే కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు చేపట్టాల్సింది పోయి సాగునీరు అందించకుండా పొలాలను ఎండగొడుతున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలైన ధాన్యంకు రూ.5 వందల బోనస్ రైతుబంధు ఇవ్వడం లేదని ఆరోపించారు.



మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సాగునీరు, కరెంటు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఇన్వర్టర్, కన్వర్టర్ లు తిరిగి వచ్చాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సద్వినియోగపరుచుకోని కారణంగా రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు మాని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించాలని హితవు పలికారు. ఎన్నికల హామీ మేరకు రుణమాఫీ చేసి రైతుబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా రాధ కృష్ణ శర్మ బీఆర్ఎస్ నాయకులు వంగ నాగిరరెడ్డి జీడిపల్లి కమలాకర్ రావు గుండు భూపేష్ సాయిరాం సోమిరెడ్డి రమేష్ గౌడ్ శ్రీహరి యాదవ్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## తుక్కుగూడ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బయలుదేరిన

# పటాన్‌చెరు నియోజకవర్గ “కాంగ్రెస్ సైన్యం”

**జన జాతర సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు**

**పటాన్ చెరు వెలుతురు ఏప్రిల్ 06:**
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు తుక్కుగూడలో 10 లక్షల మందితో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్ నుండి తుక్కుగూడ భారీ బహిరంగ సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి, పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరిన నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు, ఎంపీ అభ్యర్థి నీలం మధు.





## చలో తుక్కుగుడ తెలంగాణ జన జాతరకు కదిలిన సిద్ధిపేట కాంగ్రెస్ నాయకులు

# జెండా ఊపి ముందుకు నడిపించిన కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్

**- సిద్దిపేట నుండి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదును బలపరుస్తూ చేక్రదర్ గౌడ్ యువసేన ఆధ్వర్యంలో భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు**

**- సిద్దిపేట ప్రజలు దొరల గడీల నుండి విముక్తి పొందే రోజు దగ్గర్లోనే ఉంది**

**సిద్దిపేట రూరల్, వెలుతురు ఏప్రిల్ 06:**
సిద్దిపేట నియోజవర్గం నుండి వందలాదిగా నీలం మధు ముదిరాజ్ నాయకత్వం బలపరుస్తూ చక్రధర్ గౌడ్ యువసేన ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబోతున్న ఛలో తుక్కుగూడ జన జాతర సభకు సుమారు 50 వాహనాల్లో 500 మంది కార్యకర్తలు తరలివెళ్ళారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత చక్రధర్ గౌడ్ జెండా ఊపి కార్యకర్తలలో ఉత్సాహం నింపి ముందుకు నడిపించారు. చక్రధర్ మాట్లాడుతూ సిద్దిపేట బీఆర్ఎస్ కు కంచుకోట అన్నారు కదా ఆ కంచు కోటను బద్దలు కొడుతూ బానిస సంకెళ్ళు తెంచెందుకు సిద్ధంగా ఉన్నానని ప్రజలు ఇప్పటికైనా ప్రజలు దోరల గడీలనుండి భయటకు రావలన్నారు బీసీ కులాలన్నీ ఐక్యమై లోక్ సభ ఎన్నికల్లో బీసీ మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను బీసీలంతా ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తి సహాయ సహకారాలు అందించి అండగా నిలవాలని అభ్యర్థించారు సంపూర్ణ మద్దతు ఉంటుందని దశాబ్దాలుగా మెదక్ ప్రాంతంలో బీసీలకు అవకాశం దక్కలేదన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలో 64శాతం బీసీల ఓట్లు ఉన్నప్పటికీ ఏదైనా పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వాలంటే భయపడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాంటిది బీసీల హక్కుల కోసం పోరాడుతున్న నీలం మధును గుర్తించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు మధుకు బీసీలంతా అండగా ఉంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ వర్గాలను గెలిపించుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు బీసీ కులాలు ఇతర అన్ని కులాల మద్దతుదారులు సానుభూతిపరులు ఏకం కావాలన్నారు. పార్లమెంటుకు మధును పంపితే ఆయన మద్దతుతో బీసీల హక్కుల కోసం పోరాడుతామని పేర్కొన్నారు

# ధనశ్రీలో గ్రామంలో ఘనంగా బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌ బాద్ జగన్నాథ్**

**జహీరాబాద్, 06 ఏప్రిల్ వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలంలోని ధనశ్రీ గ్రామంలో బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం కేంద్ర ఇన్చార్జ్ సిద్ధప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌ బాద్ జగన్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సభనుఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి అతి తక్కువ మందితో 1980 ఏప్రిల్ 06న పార్టీని స్థాపించడం జరిగిందని, అప్పటినుంచి ఇప్పటివరకు అంచలంచలుగా ఎదుగుతూ రెండుపార్లమెంటు సీటు నుంచి 304 పార్లమెంటు సీటు వరకు ఎదిగి, దేశంలో 12 రాష్ట్రాలు అధికారం సాధించి ఎన్ డి ఎ కూటమితో సహా 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నదని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధిక మెంబర్షిప్ ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, మరియు అటల్ బిహారీ వాజ్పేయి , ఆశలతో లాల్ కృష్ణ అద్వానీ మార్గదర్శనంలో బిజెపి కార్యకర్తలు దేశం కోసం సమాజం హితం కోసం ధర్మ రక్షణ కోసం నిరంతరం పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తూ ఈ రోజు నరేంద్ర మోడీ యొక్క నాయకత్వంలో ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామి దేశంగా



నిలపడం కోసం భారత్ను విశ్వ గురువుగా నిలపడం కోసం పని చేయడం జరుగుతున్నదని తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 400 పైచిలుకు సీట్లతో సాధించి, తిరిగి మూడో సారి అధికారం చేపడుతుందని, దేశం ఇంకా మెరుగైన అభివృద్ధి కోసం ప్రజలు భారతీయ జనతా పార్టీని ఓట్లు వేసి గెలిపించాలని వారు అన్నారు. అదేవిధంగా జహీరాబాద్ యొక్క పార్లమెంట్ సీటును కూడా తెలంగాణలో మొదటి స్థానంలో అత్యధిక మెజార్టీతో బీబీ పాటిల్‌ను గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, కార్యదర్శి సుదర్శన్, సీనియర్ నాయకులు రామన్న ,మల్లికార్జున స్వామి, రాజ్ కుమార్ ,భూత అధ్యక్షులు కళాకార్, సాగర్, సుధాకర్, వార్డ్‌మెంబర్ నాగేష్, కార్యకర్తలు ధనరాజ్, తుకారం, విశ్వనాథ్, నాగయ్య స్వామి, భీముషా, అనిల్, మారుతి, ధనరాజ్, గంగారాం, మల్లు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజానికి ముప్పు తెచ్చే నేరస్థులకు అంత్యక్రియలు ఖాయం

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హెచ్చరిక

**లక్నో ఏప్రిల్ 6 (వెలుతురు):**
సమాజానికి ముప్పు తెచ్చే నేరస్థులకు 'రామ్ నామ్ సత్య్ హై' (అంత్యక్రియలు) ఖాయమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హెచ్చరించారు. మనిషి మృతదేహానని మోసేటప్పుడు వెంట వెళ్లేవారు 'రామ్ నామ్ సత్య్ హై' అంటూ నినదించడం అనేది హిందూ మత విశ్వాసాల్లో ఒకటిగా ఉంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా అలీగఢ్‌లో జరిగిన బీజేపీ ర్యాలీలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, ఆడకూతుళ్ల, వ్యాపారవేత్తలు ఎలాంటి ఆందోళనలు లేకుండా రాత్రిపూట బయటకు వెళ్లగలరని ఎవరూ ఊహించలేదని, అయితే అందుకు తాము భరోసా ఇస్తున్నామని అన్నారు. రాముడి నామం జపిస్తూ జీవితాలను గడుపుతున్నామని, రాముడు లేకుండా ఏదీ సాధ్యం కాదని చెప్పారు. కానీ, ఎవరైనా సరే సమాజ భద్రతకు ముప్పు కలిగిస్తే 'రామ్ నామ్ సత్య' కూడా ఖాయమని హెచ్చరించారు.ఓటింగ్ అనేది చాలా ముఖ్యమని, నిరంతర ప్రగతి, అభివృద్ధికి ఓటింగ్ ప్రాధాన్యతను అంతా గుర్తెరగాలని సీఎం సూచించారు. పదేళ్ల క్రితం కన్న కలలు ఈరోజు వాస్తవరూపం దాల్చాయని, ఇందుకు ప్రజలు ఓటింగ్ విలువ తెలుసుకోవడమే కారణమని అన్నారు. తప్పుడు ఓటు వల్ల దేశం అవినీతి ఊబిలోకి వెళ్లిపోతుందని అన్నారు. గతంలో అరాచకత్వం, కర్ఫ్యూలు, చట్టాలను పట్టించుకోకపోవడం ఉండేదని, మన ఆడకూతుళ్లు, యువకులకు ముప్పు పొంచి ఉండేదని అన్నారు.



### మోదీపై ప్రశంసల జల్లు

దేశవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధి క్రెడిట్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికే దక్కుతుందని యోగి ఆదిత్యనాథ్ ప్రశంసించారు. “మోదీ పేరుతో మోదీకి ఓటు వేస్తే, మీ భవిష్యత్తుకు గ్యారెంటీ. ప్రపంచ స్థాయి కట్టడాలు, హైవేలు, విమానాశ్రయాలు, డిఫెన్స్ కారిడార్లు, మెడికల్ కాలేజీ, యూనివర్శిటీలు ఏదైనా కావచ్చు, అవన్నీ నిర్మితమవుతాయి” అని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల ఫలితాలపై తనకెంతో ధీమా ఉందని, ప్రజలు సైతం ఇప్పటికే మూడోసారి మోదీ ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే మొదటి మూడేళ్లలోనే భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకోవడం ఖాయమని అన్నారు. 80 ఎంపీ స్థానాలున్న యూపీలో లోక్‌శభ ఎన్నికలు మొత్తం 7 దశల్లోనూ జరుగనున్నాయి. ఏప్రిల్ 19తో మొదలై జూన్ 1తో పోలింగ్ ముగుస్తుంది. జూన్ 4న ఫలితాలు వెలువడతాయి.

# పంజాబీ దమ్ ఆలూ రెసిపి





దమ్ ఆలూగా కూడా పిలిచే ఈ వంటకం చక్కగా ఉడికిన, మసాలా దినుసులన్నీ కూరబడిన ఆలూ, ఇంకా కస్తూరి మెంతులు, జీలకర్ర, జీడిపప్పు, ఏలకులు, దాల్చిన చెక్క, ఇతర భారతీయ దినుసులన్నీ వేసి నోరూరించే కూరల అద్భుతమైన కాంబినేషన్.



పంజాబీ దమ్ ఆలూ వంటకం ప్రపంచంలోనే నోరూరించే పంజాబీ ఆహార స్టైల్ నుంచి వచ్చింది. మొదటిసారి రుచి చూసినప్పటినుండి అందరికీ అభిమాన ఆలూ రెసిపి అయిపోయింది. ఇది సులభంగా వండుకోగలిగే వంటకం,పైగా ఆఖరున నోరూరించే కూర తయారైనప్పుడు మనకి ఇంకా ఇంకా తినాలనిపించే వంటకం కాబట్టి పంజాబీ ఆలూ ఎన్నటికీ బోర్ కొట్టదు. పంజాబీ ఆహారంలోనే ముఖ్య వంటకమైన పంజాబీ ఆలూ రెసిపి భారతీయ ప్రసిద్ధ వంటకంగా ప్రపంచంలో పేరు తెచ్చుకుంది.దీన్ని మీరు దాదాపు ఏ పెళ్ళిలోనైనా ,ఇతర ఫంక్షన్లలోనైనా చూడవచ్చు. ఈ రెసిపిలో ప్రత్యేకత ఏంటంటే ఇది మామూలుగా పెరుగుకి సంబంధించిన తడి కూర అయినా కూడా, మనం దీన్ని పొడి దమ్ ఆలూ మసాలాగా మార్చుకుని ముఖ్య భోజనం ముందు వంటకంలా వడ్డించుకోవచ్చు.

**కావలసినవి**

1.చిన్న బంగాళదుంపలు 15–18 2.కొత్తిమీర చేతికి పట్టినన్ని 3.టమాటా ప్యూరీ 3/4 కప్పు 4.పెరుగు 3/4కప్పు 5.నూనె 5చెంచాలు 6.ఉల్లిపాయ 1 కప్పు 7.అల్లంవెల్లుల్లి పేస్టు 1 చెంచా 8.జీలకర్ర 1 చెంచా 9. జీడిపప్పు 6–7 10. దాల్చినచెక్క 1 ముక్క 11.ఏలకులు1 12.లవంగాలు1 13.ధనియాలు 1చెంచా 14.కస్తూరి మెంతులు 1 చెంచా 15. పంచదార 1 చెంచా 16.కారం 1 చెంచా 17.ఉప్పు1 చెంచా 18. ఇంగువ1 చెంచా 19. బిర్యానీ ఆకు 1 20.పసుపు 1 చెంచా

**తయారు చేసే విధానం:**

1. మిక్సీ జార్‌లో ధనియాలు, దినుసులు, జీడిపప్పు, జీలకర్ర అన్నీవేసి మెత్తని పొడిలా మిక్సీ పట్టండి.
2. కుక్కర్ తీసుకుని నీళ్ళు పోసి, బంగాళదుంపలు వేయండి.
3. బంగాళదుంపలు మెత్తగా అయ్యేవరకు కుక్కర్ లో ఉడికించండి.
4. బంగాళదుంపల తొక్క తీసేసి, ఫోర్క్ తో ఆలూలలో గుచ్చండి. దానివలన దినుసులు లోపలి వరకూ వెళ్తాయని ఖచ్చితంగా తెలుస్తుంది.
5. ఒక పెనం తీసుకుని, నూనె వేసి, బంగాళదుంపల పైపొర గోధుమరంగులోకి మారేదాకా వేయించండి.
6. ఇంకో పెనం తీసుకుని, నూనె,బిర్యానీ ఆకు, అల్లం వెల్లుల్లి పేస్టు, ఉల్లిపాయ ముక్కలు వేసి ఉల్లిముక్కలు లేత బ్రౌన్ రంగులోకి మారేదాకా కలపండి.
7. టమాటా ప్యూరీని వేసి మళ్ళీ కలపండి.
8. ప్యూరీ గట్టిపడుతుంటే, మసాలా దినుసుల మిశ్రమాన్ని వేసి ఆపకుండా కలుపుతూ ఉండండి.
9. పెరుగు, కారం, ఉప్పు వేసి బాగా కలపండి
10. పసుపు, పంచదార వేసి 23నిమిషాలు కలిపి నీళ్ళు ఆఖరిలో పోయండి.
11. కస్తూరి మెంతులు వేసి ఒక నిమిషం కలపండి.
12. మూతలు ఉంచి కొన్ని నిమిషాలు ఉడకనివ్వండి, కూర గట్టిపడుతూ, అన్ని దినుసుల వాసన మీకు తెలుస్తుంది.
13. బంగాళదుంపలను ఈ కూరలో వేసి బాగా కలపండి.
14. బంగాళదుంపలు కూరలో వేసి ఉడికించాక, దమ్ ఆలూను బౌల్ లోకి తీయండి. 15.ఇక దీన్ని కొత్తిమీరతో పైన అలంకరించి చపాతీ లేదా పూరీకి పక్కన వంటకంలా వడ్డించండి.



## రుచికరమైన కాకరకాయ చిప్స్

**కావలసిన పదార్థాలు**

కాకరకాయలు – అరకిలో
ఎండుకొబ్బరి తురుము – పావుకప్పు
జీడిపప్పు – పావుకప్పు
పసుపు – 1 టీ స్పూన్
కారప్పూస – అరకప్పు
పంచదార – పావుకప్పులో సగం
జీలకర్ర 1 టీ స్పూన్
కరివేపాకు 1 కట్ట
కారం – 2 టీ స్పూన్లు
నూనె – అరకప్పు
ఉప్పు తగినంత

**తయారీ విధానం**

కాకరకాయలకు పొట్టు, లోపలి గింజలు తీసి గుండ్రంగా చిన్న ముక్కలు కోయాలి. వీటిలో ఉప్పు, పసుపు, మంచినీళ్లు పోసి ఉడికించి ఆ నీళ్లని వంపేయాలి. మళ్లీ వీటిలో పంచదార, మంచినీళ్లు పోసి ఉడికించి, మిగిలిన నీళ్లన్నీ పిండేయాలి.

బాండీలో నూనె వేడి చేసి జీలకర్ర, ఇంగువ, పసుపు, కరివేపాకు వేయించాలి. అందులోనే ఉడికించిన కాకరకాయ ముక్కలు కొద్దిగా వేయించాలి. తర్వాత ఎండుకొబ్బరి, కారప్పూస, వేయించిన జీడిపప్పు, కారం, ఉప్పు కలిపి చివర్లో కొత్తిమీర తరుగు చల్లాలి.

- పసుపు నీటితో వంటగదిని శుభ్రం చేయడం వల్ల ఈగలు దరి చేరవు.
- క్యాబేజీని ఉడికించే సమయంలో వాసన వస్తుంటుంది. వాసన రాకుండా ఉండాలంటే చిన్నం అల్లం ముక్క వేసి తేడాను గమనించండి.

## కాలీఫ్లవర్ రుచులు

### కాలీఫ్లవర్ వల్కనో

**కావలసినవి:** కాలీఫ్లవర్1 (పెద్దది), వైట్‌సాస్3 కప్పులు చీజ్అరకప్పు, ఉప్పుతగినంత మిరియాలపొడితగినంత వైట్‌సాస్ తయారీకి వెన్న ఒకటిన్నర టేబుల్ స్పూన్లు కార్న్‌ఫ్లోర్ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, పాలు 3కప్పులు

**తయారుచేసే విధానం:** ఒకసాస్‌లో వెన్నను కరిగించి, కార్న్‌ఫ్లోర్‌ను దానికి బాగా కలిపి పాలుపోయండి. సన్నని మంటమీద కలుపుతూ, సాస్ చిక్కబడేంతవరకూ ఉడికించండి. తగినంత ఉప్పును చేర్చండి వైట్‌సాస్ తయారవ్వతుంది. కాలీఫ్లవర్‌ను అడుగుచెక్కి శుభ్రంగా కడగండి. ప్రెషర్ కుక్కర్‌లో ఉంచి, ఉడికించండి. అరగంట ఉడికించి బయటకు తీయండి. ఉప్పు, మిరియాల పొడి దానిమీద చల్లండి. బేకింగ్ డిష్‌లో ఉంచి దానిమీద వైట్‌సాస్ పోయండి. తురిమిన చీజ్ చల్లి ఓవెన్‌లో ఉంచి, చీజ్ కరిగిన తరువాత బయటకు తీయండి. వేడిగా సర్వ్ చేయండి.



### షాహీ గోబీ మటర్

**కావలసినవి:** కాలీఫ్లవర్ ఒక కిలో పచ్చి బఠానీపావ్వకిలో, ఉల్లిపాయలు4 అల్లంఅంగుళం ముక్క, వెల్లుల్లిరేకలు10 జీలకర్రఒక టీ స్పూన్, గరం మసాలా ఒక టీస్పూన్ పచ్చిమిరపకాయలు4 లేక 6, ఆమ్‌చూర్అర టీస్పూన్ టమాటాలు అరకిలో, పెరుగుఅరకప్పు కోవాఒక టేబుల్‌స్పూన్ ఎండుద్రాక్ష రెండు టేబుల్ స్పూన్లు నెయ్యినాలుగు టేబుల్ స్పూన్లు కొత్తిమీరఒక కట్ట, ఉప్పురుచికి తగినంత

**తయారుచేసే విధానం:** బఠానీలను మెత్తగా ఉడికించి నీటిని వార్చి ఓ ప్రక్కన ఉంచండి. కాలీఫ్లవర్‌ను విడివిడిపూలుగా తరగండి. రెండు టేబుల్‌స్పూన్ల నేతిని వేడిచేసి కాలీఫ్లవర్ ముక్కలను కొంచెం ఎర్రబడేంతవరకు వేయించాలి. వెడల్పాటి పాన్‌లో మిగిలిన నేతిని వేడిచేసి అందులో తరిగిన ఉల్లిముక్కలు, రెండు పచ్చిమిరపకాయలు తరిగిన ముక్కలు, తరిగిన అల్లం, వెల్లుల్లి, జీలకర్ర, ఆమ్‌చూర్ గరం మసాలా కలపాలి. తరిగిన టమాటా ముక్కలు వేసి, కలిపి వేయించి పెట్టుకున్న కాలీఫ్లవర్ ముక్కలు, ఎండు ద్రాక్ష, కోవాలను చేర్చి కలిపి, రెండు కప్పుల నీరు పోయండి. బఠానీలో వేసి పది నిమిషాలు ఉడికించండి. మిగిలిన పచ్చి మిరపకాయలను కొత్తిమీరను తరిగి పైన చల్లి వేడిగా వడ్డించండి.

## సూప్స్ అండ్ స్టాటర్స్

### బేబీ కార్న్ స్ట్రాటర్స్ ...

**కావల్సిన పదార్థాలు :** బేబీకార్న్ 15, పెరుగు సగం కప్పు, జీలకర్ర రెండు చెంచాలు, ఉప్పురుచికి తగినంత, మైదా 1/2కప్పు, మొక్కజొన్న పిండి సగం కప్పు, నిమ్మరసంఅరచెంచా, కారంఅరచెంచా, నూనె వేయించడానికి సరిపడా

**తయారీ విధానం:** ముందుగా బేబీ కార్న్ శుభ్రంగా కడిగి రెండు పొడవు ముక్కల్లా చేసుకోవాలి. ఓ గిన్నెలో సగం దాకా నీళ్ళు పోసి అందులో ఈ బేబీకార్న్ ముక్కలు వేసి స్టౌ మీద పెట్టాలి . నీళ్ళు కొద్దిగా వేడి అయ్యాక బేబీకార్న్ ముక్కల్ని వేయాలి. నీళ్లు మరిగాక దింపి బేబీకార్న్‌ని వేడినీటిలోనే ఉంచి పక్కకు పెట్టాలి. ఐదుని ముషాలయ్యాక నీటిని వంపేయాలి. ఓ గిన్నెలో పెరుగు, తగినంత ఉప్పు, చెంచా జీలకర్రపొడి తీసుకొని బాగా కలపాలి. ఇందులో బేబీకార్న్‌ని వేసి వాటిని పెరుగు బాగా పట్టేలా కలిని ఒక గంటసేపు అలాగే ఫ్రిజ్ లో ఉంచాలి. ఆలోపు మైదా, మొక్కజొన్న పిండి, మిగిలిన జీలకర్రపొడి, కారం, మరికొంచెం ఉప్పు, నిమ్మరసం ఓ గిన్నెలో తీసుకొని నీళ్ళు పోసుకుంటూ చిక్కని పిండిలా కలుపుకోవాలి. ఇప్పుడు ఫ్రిజ్ లో ఉంచిన బేబీకార్న్‌ని తీసి మైదా మిశ్రమంలో ముంచి కాగుతున్న నూనెలో వేయాలి. అన్ని వైపులా ఎర్రగా వేగిన తర్వాత పక్కకు తీసేయాలి. కచెప్‌తో వేడి వేడిగా తింటే రుచికరంగా ఉంటాయి.



### పాలకూర, స్వీట్ కార్న్ సూప్

**కావల్సిన పదార్థాలు:** స్వీట్‌కార్న్ రెండు కప్పులు, వెల్లుల్లి తరుగు టేబుల్‌స్పూను, ఉప్పు తగినంత, మిరియాలపొడి రుచికి సరిపడా, పాలకూర తరుగు కప్పు, నూనె రెండు చెంచాలు, క్రీం కొద్దిగా.

**తయారీ విధానం:** పొయ్యిమీద బాణలి పెట్టి నూనె వేయాలి. అది వేడయ్యాక వెల్లుల్లి తరుగు వేయించాలి. నిమిషమయ్యాక స్వీట్‌కార్న్ వేసి వేయించాలి. అవి కాస్త వేగాక నాలుగు కప్పుల నీళ్లు పోసి మంట పెంచాలి. అవి మరుగుతున్నప్పుడు తగినంత ఉప్పు, మిరియాలపొడీ వేసి దింపేయాలి. ఆ నీళ్ల వేడి తగ్గాక స్వీట్‌కార్న్‌ని మిక్సీలో తీసుకుని మెత్తని గుజ్జులా చేసుకోవాలి. దీన్ని మళ్లీ నీళ్లలో వేసి పొయ్యిమీద పెట్టాలి. రెండు నిమిషాల తరవాత పాలకూర తరుగు వేసి మంట తగ్గించాలి. కాస్త ఉడికాక దింపేసి క్రీం వేస్తే చాలు.

### చికెన్ టిక్కా

**కావల్సిన పదార్థాలు:** ఎముకల్లేని చికెన్ ముక్కలు అరకేజీ, సెనగపిండి ఒకటిన్నర టేబుల్‌స్పూను, పెరుగు కప్పు, కారం చెంచా, మిరియాలపొడి, గరంమసాలా అరచెంచా చొప్పున, పసుపు పావుచెంచా, ఉప్పు తగినంత, ధనియాలపొడి అర చెంచా, కసూరీమేథీ ముప్పావుచెంచా, నిమ్మరసం టేబుల్‌స్పూను, బిర్యానీ మసాలా అరచెంచా.

**తయారీ విధానం:**

పైన సిద్ధంచేసుకున్న పదార్థాలన్నింటినీ ఓ గిన్నెలోకి తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. ఈ గిన్నెను ఫ్రిజ్‌లో అరగంట నుంచి గంట ఉంచాలి. తరవాత ఇవతలకు తీసి ఇనుప చువ్వలకు గుచ్చి నిప్పులమీద కాల్చుకోవాలి.

వంటగదిలో రుచికరమైన వంటలు చేయాలని చూస్తున్నారా? మంచి వంటకాలు ఎలా వుంటాయో మీరు ఊహించుకోవచ్చు. వంటగదిలో మీరు కొత్తగా ప్రవేశిస్తున్నారా? మీరు వంటలో నిపుణులైనా కాకపోయినా? మీరు వంటప్రక్రియలో, వండిన పదార్థాలను నిల్వ వుంచటంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనాలి. వంట చేసే చిట్కాలు, మెళకువలు ఇంతవరకు మీకు తెలియలేదా? ఆందోళన చెందకండి. మేము మీకు వంటగదిలోని పెనాలు, కూరగాయలు కోయటం వంటి అంశాలపై కొన్ని ఉపయోగకరమైన చిట్కాలు, మెళకువలు అందిస్తున్నాం. పరిశీలించండి.

- వంటనూనె నిల్వ కంపు కొడుతూంటే, దానిలో ఎనిమిది లేదా పది నల్లటి మిరియాలు వేయండి. అది కొన్ని వారాలవరకు చెడు వాసన రాకుండా వుంటుంది.
- పంచదార డబ్బాకు చీమలు పడుతున్నాయా? చీమలు పట్టకుండా డబ్బాలో 3 లేదా 4 లవంగాలు పడేయండి. ఇక చీమలు అక్కడికిచేరవు.
- పప్పు దినుసులను డబ్బాలలో పోసే ముందు సమయం వుంచండి. ఈ చర్య కేక్ సమంగా కోసేలా చేస్తుంది.
- ఉప్పును వర్షాకాలంలో గడ్డ కట్టకుండా వుంచటానికి గాను కొద్ది బియ్యాన్ని ఒక గుడ్డలో గట్టిగా కట్టి ఉప్పు డబ్బాలో వేయండి.
- పచ్చళ్ళు ఎపుడూ బూజు పడుతూంటాయి. బూజు పట్టకుండా ఒక చిన్న గుడ్డలో ఆవాలు మూట కట్టి దానిని పచ్చడి జాడీలో శుభ్రమైన చెంచాతో పెట్టి

# నోరూరించే వంటలు.... చేయటంలో మెళకువలు!



వాటిని వేయించండి. ఇలా చేస్తే వాటికి పురుగు, బూజు పట్టకుండా వుంటుంది.

- కొత్తిమీర కట్టలు ఫ్రిజ్‌లో పెట్టేటపుడు ఒక ప్లాస్టిక్ డబ్బాలో పెట్టి అందులో పెట్టండి. త్వరగా వాడకుండా వుంటాయి.
- బాండ్లీలో నూనె పొంగకుండా నూనె వేడి ఎక్కేటపుడే కొంచెం ఉప్పు వేయండి. నూనె పొంగకుండా వుంటుంది. లేదా అతి తక్కువగా పొంగుతుంది.
- పాలు త్వరగా తోడుకోవాలా? పాలలో కొద్దిగా జొన్న పిండి లేదా విటమిన్ సి టాబ్లెట్ వేయండి. గడ్డ పెరుగు తోడుకుంటుంది.
- యాపిల్ కోసిన తర్వాత దానిని ఉప్పు నీటిలో కడగండి. ఇక ఆ ఆపిల్ ముక్కలు ఎప్పటికి తాజాగా వుంటాయి.
- చికెన్ లేదా మటన్ లివర్‌ను పాలలో 15 నుండి 20 నిమిషాలు నానపెట్టి ఉడికించండి. అది మెత్తగా వుండటమే కాక, మంచి రుచిని కూడా ఇస్తుంది.
- ఆహారంలో గరిష్ట విలువ కొరకు కొద్ది చుక్కలు చింతపండు రసాన్ని వేయండి. పాలు అధికంగా మరిగి వాసనా? దానిలో కొద్దిగా ఉప్పు వేయండి. వాసన తగ్గుతుంది.
- గుడ్లు ఉడికించే ముందు అవి పగలకుండా కొద్దిగా ఉప్పు మరియు కొద్ది చుక్కలు వినేగర్ వేయండి.
- కేక్‌ను కోసేటపుడు, కత్తిని చల్లని నీటిలో కొంత వుంచండి. పచ్చడి జాడీనుండి ఎపుడు బయటకు తీసినా, దానిని పొడి గరిటెతో తీయండి, గాలి చొరకుండా మూత గట్టిగా పెట్టండి.
- వెల్లుల్లి వలవకుండా వుండాలంటే, వాటి రెబ్బలు విడదీని వాటిని కొద్ది ఉప్పు, వినేగర్ తో కలిపి ఫ్రిజ్ లో వుంచండి. అవి చాలా రోజులు తాజాగా వుంటాయి.
- మీ ఫ్రిజ్‌లో చేపలు తాజాగా వుండాలంటే, పచ్చి చేపలను లేదా మాంసాన్ని బాగా కడగండి, పూర్తిగా ఎండపెట్టండి. వాటిని ప్లాస్టిక్ బేగ్‌లలో వుంచి రిఫ్రిజిరేటర్‌లో పెట్టండి.
- ప్రతిరోజూ వంట చేసే వారికి ఈ వంటింటి చిట్కాలు ఎంతో సహకరిస్తాయి. ఇవి ఆచరణలో పెడితే, వంట ఎంతో తేలిక. మీకు కనుక మరిన్ని చిట్కాలు తెలిసివున్నట్లయితే, మాకు వ్రాయండి. మీ అనుభవాలు మాతో పంచుకోండి.



వైభవం

## విద్యార్థుల ప్రవర్తన

పాఠశాల ఒక సామాజిక దేవాలయం. అక్కడ అందరూ సమానం. పేద, ధనిక భేదాలు ఉండకూడదు. పురాణాల కాలం నుంచి మన విద్యావ్యవస్థలో ఇది కనిపిస్తుంది. దశరథ మహారాజు కుమారులైన రామలక్ష్మణభరతశత్రుఘ్నులు వసిష్ఠుడి దగ్గర, బలరామకృష్ణులు సాందీపని ముని దగ్గర ధనవంతుల పిల్లల్లా విద్యనభ్యసించలేదు. నిరాడంబరంగా, సామాన్యుల్లాగే చదువుకున్నారు. సామాజిక, రాజనీతి విషయాలలో శ్రీరామచంద్రుడు ఈనాటికీ ఆదర్శమూర్తిగా భావించడానికి కారణం గురువు దగ్గర వినయంగా విద్యనభ్యసించడమే. శ్రీకృష్ణుడు నిరుపేద అయిన కుచేలుడితో స్నేహం చేశాడు. వారి మైత్రి గురుకులం వరకే పరిమితం కాలేదు. కృష్ణుడు ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగాక కూడా కుచేలుడిని ఆదరించాడు. తన సరసన కూర్చోబెట్టుకొని, గౌరవించేంతటి సంస్కారం ఆనాటి విద్యావిధానం నేర్పినదే.

## ఏదైనా.. విజ్ఞాన గని

ప్రతి మనిషి చదువుకోవాలి. చదువుకుంటేనే మంచి మనుగడ. పరిణామ క్రమంలో విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయి. పురాణకాలంలో గురుకులాల్లో చదువుకునేవారు. బౌద్ధమత రోజుల్లో అది ఆరామాలకు చేరుకుంది. తర్వాత అనేక సంస్కరణలకు నోచుకుంది, అనేక విధానాలు అలవర్చుకుంది. ఒకనాడు గురుకులం.. ఇంకోనాడు ఆరామం.. ఇప్పుడు పాఠశాల.. ఏదైనా విజ్ఞానాన్ని ప్రసాదించే ఆలయమే. అక్కడ గురువే దైవం. అక్కడికి వచ్చే శిష్యుడు పరమభక్తుడు. ఆ భక్తుడిని పరిపూర్ణంగా అనుగ్రహించాల్సింది గురుదేవుడే. ఒత్తిడి లేని చదువును అనుగ్రహించి.. విజ్ఞానాన్ని కటాక్షించి.. వారి జీవిత మార్గానికి వెలుగు ప్రసాదించాలి.

# ఎవరు గురువు? ఏది చదువు?

**విద్యార్థికి ఈ సమాజం అంతా గురువే. తెలియని విషయాలు చెప్పేవారందరూ గురువులే. చేపలు పట్టే వ్యక్తి కూడా ఏకాగ్రత విషయంలో గురువే అని వివరిస్తుంది మహాభాగవతంలోని అవధూత ఉపాఖ్యానం. సమాజం నుంచి సమగ్రమైన విజ్ఞానం లభిస్తుంది. మనసు వికసిస్తుంది. తుదిగా ఆ సమాజంపై గౌరవం ఏర్పడుతుంది.**

గమ్యం తెలియని జీవన గమనానికి దారి చూపే దీపం చదువు. విద్యార్థి జీవితం సజావుగా సాగేందుకు ఆ దీపాన్ని భద్రంగా పట్టుకొని ఉండే జ్ఞానాధారం గురువు. విద్యార్జన మహాయాగం వంటిది. దానిని నిర్వహించే బ్రహ్మ గురువు. ఆయన అనుగ్రహం విద్యార్థిని జ్ఞానవంతుడిని చేస్తుంది. విద్యార్థి చదువు గురువుతో ఉండే అనుబంధం మీద ఆధారపడి ఉంటుంది. గురుశిష్యుల సంబంధం గురించి, సమాజహితాన్ని కోరే చదువు గురించి మన సనాతన ధర్మం ఏం చెప్పిందంటే..

తమ చిన్నారికి మూడో యేడు వచ్చిందో లేదో తల్లిదండ్రులకు ఆరాటం. ఎప్పుడెప్పుడు అక్షరస్వీకారం చేయిస్తామో.. ఎప్పుడెప్పుడు బడికి పంపిస్తామో అని. మన సంప్రదాయంలో పిల్లలను బడిలో వేయడం కూడా ఒక సంబరమే. పప్పు బెల్లాలు, పలకాబలపాలు తోటి పిల్లలకు పంచిపెట్టి.. తమ పిల్లలతో ఓనమాలు దిద్దిస్తారు. ఆనందంగా మొదలయ్యే విద్యార్థి జీవితం ఓ మధురానుభూతి. చదువంటే ఓ సంతోషం, ఓ ఆనందం. బడికి పోవాలనే ఒకటే ఆరాటం. ఎలాంటి ఒత్తిడి లేకుండా, హాయిగా చదువుకోవడం తొలినాళ్ల నుంచి మన విద్యావ్యవస్థలో కనిపిస్తుంది. అప్పుడే పునాది గట్టిగా ఉంటుంది. దానిపై భవిష్యత్ బంగారుమేడ గట్టిగా నిలవగలుగుతుంది.

### మనిద్దరం కలిసి..

విద్యార్థి జీవితం గురువుపైనే ఆధారపడి ఉంటుంది. గురుశిష్యుల బంధం ఎంత బలంగా ఉంటే.. ఆ విద్యార్థి భవిష్యత్తు అంత ఉజ్వలంగా ఉంటుంది. సనాతన విద్యావిధానం గురుశిష్యుల సంబంధాన్ని చాలా సందర్భాల్లో స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన సారాంశం కేనోపనిషత్తు శాంతి మంత్రంలో కనిపిస్తుంది.

**"ఓం సహనావవతు, సహనౌభునక్తు..
సహవీర్యం కరవావహై
తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై
ఓం శాంతిః శాంతిః శాంతిః"**

ఈ శాంతి మంత్రం విద్యావిధానానికి ఓ దిక్సూచి లాంటిది. దీనిలో ఉన్న గురుశిష్య సంబంధ అంశాలను పరిశీలిస్తే మన సంప్రదాయం వారి బంధానికి ఎంత ప్రాధాన్యం ఇచ్చిందో తెలుస్తుంది. శిష్యుడిని గురువు ఎంత ప్రేమగా చూసుకోవాలో అర్థమవుతుంది. "ఓ శిష్యుడా! మనమిద్దరినీ భగవంతుడు రక్షిస్తూ, పోషిస్తూ ఉండాలి. మనమిద్దరం శక్తిమంతులమై శ్రమిస్తూ ఉండాలి. మన అధ్యయనం తేజోవంతంగా ఉండాలి. మనిద్దరం నిరంతరం ద్వేషం లేకుండా ఉందాం" ఇది కేనోపనిషత్తులోని శాంతిమంత్ర ప్రసాదం. గురుశిష్య సంబంధం గురించి విద్యార్థికి ప్రతి గురువూ తెలియజేయాలి. అప్పుడు ఆ విద్యార్థికి గురువు ప్రాణసమానుడు అవుతాడు.

**వినయమే విద్యార్జనకు తొలిమెట్టు. గురువు కూర్చునే ఆసనం, ఆయన వినియోగించే వస్తువులను కూడా సాక్షాత్తు గురువే అనే భావనతో ఉండేవారు అప్పటి విద్యార్థులు. పాఠం ముగించుకొని గురువు వెళ్లాక.. ఆయన వినియోగించిన ఆసనాన్ని తాకడానికి సాహసించేవారు కాదు. గురువుపై అంతటి భక్తిప్రపత్తులుండేవి.**

### అందరికీ చదువు

విద్య అందరికీ అవసరమే. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. పురాణాల కాలంలోనూ ఇదే కనిపిస్తుంది. మనుషులు, దేవతలే కాదు.. చదువు ఎంత గొప్పదో అసురుల్లోనూ నాటుకుపోయింది. ఈ విషయాన్ని పోతన మహాభాగవతం ఏడో స్కందంలోని 130, 132 పద్యాల సారాంశం మనకు విశదీకరిస్తుంది. హిరణ్యకశిపుడు రాక్షసరాజు. ఆయన కుమారుడు ప్రహ్లాదుడు. ఓ రోజు చిన్నారి ప్రహ్లాదుడిని చెంతకు పిలిచిన హిరణ్యకశిపుడు లాలనగా..

**చదువని వాడజ్ఞుండగు,
జదివిన సదసద్వివేక చతురత గలుగుం
జదువగ వలయును జనులకు, జదివించెద
నార్యులొద్ద జదువుము తండ్రీ!'**

అని అన్నాడు. "జీవితానికి చదువు చాలా ముఖ్యం, చదువుకోని వాడు అజ్ఞానిగా ఉంటాడు.. వాడు పశువుతో సమానం. చదువుకుంటే తెలివితేటలు బాగా వస్తాయి. చదువనేది మంచి ఏమిటి? చెడు ఏమిటి? అనే వివేకాన్ని కలిగిస్తుంది. అందుకే పుట్టిన ప్రతివాడూ చదువుకోవాలి. నిన్ను మంచి గురువుల దగ్గర చదివిస్తాను" అని ఆ పద్య భావం. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్య ప్రాధాన్యం తెలియజేయాలి. తగిన విధంగా ప్రోత్సహించాలి. విద్యపై ఆసక్తి కలిగించే విషయాలు చెప్పాలి. అప్పుడు పిల్లలకూ బడిపై మమకారం పెరుగుతుంది. చదువుపై ఆసక్తి కలుగుతుంది.

### సంస్కరించే విద్య..

ఇప్పుడు చదువంటే.. మార్కులు. ఉత్తీర్ణత శాతం. పోటాపోటీ పరుగు. తల్లిదండ్రులు కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. బాగా చదవాలంటూ పిల్లలపై ఒత్తిడి చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లి తమ పిల్లాడికి మార్కుల గురించి అడుగుతున్నారే కానీ, ఎలాంటి విద్య బోధిస్తున్నారో, ఏం నేర్పించాలో సూచించడం లేదు. కానీ, తల్లిదండ్రులు పిల్లవాడిని బడికి పంపినప్పుడు ఎలా వ్యవహరించారో హిరణ్యకశిపుడి ద్వారా మనకు తెలియజేశారు పోతన. ప్రహ్లాదుడిని గురువులకు అప్పగిస్తూ హిరణ్యకశిపుడు.. "ఓ గురువులారా! మా పిల్లవాడు ఇప్పటిదాకా జీవితానికి సంబంధించిన జ్ఞానం లేకుండా ఉన్నాడు. నేను మా అబ్బాయి పైకి రావాలని అనుకుంటున్నాను. దయచేసి మా పిల్లవాడికి చదువు చెప్పి గ్రంథాలు చదివించండి. నీతిశాస్త్రం నేర్పించి సంస్కరించి మమ్మల్ని రక్షించండి" అని విన్నవించుకున్నాడు. ఇందులో తన కుమారుడికి నైతిక విలువలున్న విద్య నేర్పించండని కోరడం కనిపిస్తుంది. విద్యకు ముందు కావాల్సింది నైతికత. మన సంప్రదాయం నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ తరం తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఉన్నత విద్యతో పాటు, ఉన్నత విలువలు రావాలని ఆకాంక్షించాలి. మన విద్యావిధానంలో ప్రతి అంశానికీ నైతిక విలువలు జోడించి చెప్పడం సాధ్యమేనని విద్యావేత్తలు చెబుతున్నారు. ఫలితంగా పిల్లలకు విజ్ఞానంతో పాటు నైతికత అబ్బుతుంది. నీతిగా మెలగాలన్న స్ఫురణ కలుగుతుంది.

### విలువలకు కట్టుబడి

గురువు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి. నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి. విరాటరాజు కొలువులో బృహన్నలగా ఉన్న అర్జునుడు రాకుమారి ఉత్తరకు నాట్యం నేర్పించేవాడు. ఉత్తర అపురూప సౌందర్యరాశి. అజ్ఞాతవాసం ముగిసిన తర్వాత ఉత్తరను వివాహం చేసుకోవాల్సిందిగా అర్జునుడిని కోరుతాడు విరాటరాజు. అప్పుడు అర్జునుడు 'గురువుగా ధర్మం తప్పడం మంచిది కాదని, ఉత్తరను తన కుమారుడు అభిమన్యుడికిచ్చి వివాహం చేస్తాన'ని విరాటరాజుకు వివరించి చెబుతాడు.

## సత్కార్యాలతోనే సాఫల్యం!

అందమైన ఇల్లు, అనుకూలవతి అయిన భార్య, రత్నాల్లాంటి బిడ్డలు, కావాల్సినంత సంపద, విలాసవంతమైన జీవితం ఇన్ని ఉన్నా.. చాలా మందికి సంతృప్తి ఉండదు. సంపద అనేది పాక్షికమైన ఆనందాన్ని ఇస్తుందే కానీ, పరిపూర్ణమైన సంతోషానికి సోపానం కాదని గుర్తించాలి. మరి మంచి జీవితం, శాంతి, సంతోషం, సంతృప్తి ఇవన్నీ ఎలా లభిస్తాయి? ఇదే ప్రశ్నను ఒక శిష్యుడు ప్రవక్త (స)ను అడిగాడు. అప్పుడాయన 'అల్లాహ్‌ను బాగా స్మరించు, అనాథలను ఆదరించు, పేదలకు శక్తిమేర సాయం చెయ్యి'



అని ఉపదేశించారు. కానీ, నాలుగురాళ్లు సమకూరగానే మనుషుల్లో అహం పెరిగిపోతోంది. దైవాన్ని స్మరించడం మరచిపోతున్నాడు. పేదలను ఈసడించుకుంటున్నాడు. ఇలాంటి భావనలు ఉన్నంత కాలం సంతోషం దరి చేరదు. ప్రవక్త(స) చెప్పినట్లు.. సత్కార్యాల్లోనే సంతృప్తి ఉంది. ధర్మ బద్ధమైన సంపాదన, ధర్మ సమ్మతమైన ఖర్చు, మంచి పనుల కోసం వెచ్చించే సమయం.. ఇవన్నీ సంతోషానికి హేతువులు అవుతాయి. మనసుకు శాంతిని చేకూరుస్తాయి. ఇహపర సాఫల్యాన్ని అందిస్తాయి.

## మనసు జయించిన మహావీరుడు

జిన అనే పదం నుంచి ఆవిర్భవించింది జైనం. ఆ పదానికి జయించినవాడు అని అర్థం. బంధనాలు, కోరికలు, మానసిక వికారాలను జయించి (జినులై) ఉంటే కైవల్యం సాధ్యమనేది జైన మత నినాదం. దీనికోసం జనులు నిర్గ్రంధులు కావాలని వీరి ప్రధాన బోధ. అంటే భవబంధాల నుంచి విముక్తి పొందిన వారని అర్థం.



**స్థాపన:** జైన మత స్థాపకుడు వృషభనాథుడు. ఇతడు మొదటి తీర్థంకరుడు. జీవ ప్రవాహాన్ని దాటడానికి వారథి నిర్మించిన వారిని తీర్థంకరులు అంటారు. వీరు మొత్తం 24 మంది. వీరిలో చివరి ముగ్గురూ ఈ సిద్ధాంతం అభివృద్ధికి కృషి చేశారు. వారు నేమి, పార్శ్వనాథుడు, వర్ధమాన మహావీరుడు. ప్రాచీన జైన సిద్ధాంతాన్ని పూర్తి స్థాయిలో మతంగా రూపుదిద్ది ప్రచారం చేసిన వాడు వర్ధమాన మహావీరుడు. అందుకే ఆ మతం ఆయన పేరుతోనే ప్రచారం లోకి వచ్చింది.

ఇతని అసలు పేరు వర్ధమానుడు. తండ్రి సిద్ధార్థుడు. తల్లి త్రిశల. వైశాలీ నగరం దగ్గరలోని కుంద అనే గ్రామంలో జన్మించాడు. భార్య యశోద. నలందని దర్శించినప్పుడు గోశాల ముష్కర పుత్రుడు అనే సన్యాసితో పరిచయమైంది. ఆయన బోధనల ప్రభావంతో 30వ ఏట సన్యాసాన్ని స్వీకరించాడు. కొన్నాళ్లకు వస్త్రాలను కూడా విడిచి దిగంబరుడై ఆ స్థితిలోనే జృంభక పర్వత సానువుల్లో రుజుపాలిక నదీ తీరంలో మద్ది వృక్షం కింద తపస్సు ప్రారంభించాడు. అంచెలంచెలుగా తపస్సును కఠినతరం చేస్తూ 43వ ఏట జ్ఞానోదయం పొందాడు. అన్నిటినీ జయించినవాడు కాబట్టి జినుడు అని, కోరికలతో పోరాడి గెలిచినవాడు కాబట్టి మహావీరుడు అని పిలుస్తారు. ఇంకా వీర, వీరప్రభు, అతివీర, సన్మతి, జ్ఞానపుత్ర అనే పేర్లున్నాయి.

జైనానికి ఆయువు పట్టు: జైన మతానికి త్రిరత్నాలు ఆధార భూతమైన సూత్రాలు. అవి సమ్యక్ దర్శనం, సమ్యక్ జ్ఞానం, సమ్యక్ జీవనం. మరో అయిదు మార్గదర్శక సూత్రాలున్నాయి. అవి... సత్యం, అహింస, అపరిగ్రహం (ఇతర వస్తువుల కోసం ఆశ పడకపోవడం), అస్తేయం (దొంగతనం చేయకపోవడం), బ్రహ్మచర్యం. వీటన్నిటినీ బోధిస్తూ మహావీరుడు దేశాటనం చేశారు.

**పెద్దపీట:** అహింసా మార్గాన పయనిస్తే సంసారిగా ఉంటూనే కైవల్యం పొందవచ్చనేది వీరి ప్రధాన నినాదం. అందుకే వీరు అహింసకు చాలా ప్రాధాన్యతనిస్తారు. ఎంతగా అంటే... వ్యవసాయం వల్ల భూమిలోని జీవులు హింసకు గురవుతాయని వ్యవసాయం చేయకపోవడం వీరి మార్గగమనానికి పరాకాష్ఠ.

**శాఖలు:** జైనంలో దిగంబర, శ్వేతాంబర అనేవి రెండు ప్రధాన శాఖలు. కొన్ని విషయాల్లో బేధాలున్నా వీరి మౌలిక సూత్రాలు ఒకటే. వీరు నిరీశ్వర వాదులు. వీరి దృష్టిలో సృష్టికర్త లేడు. వేద ప్రామాణ్యాన్ని అంగీకరించరు. ఆత్మ అంటే జీవమని నమ్ముతారు. పర్వతాలు, లోహాల వంటివాటినీ సావర్త జీవులు అంటారు.


**నిర్యాణం:** నేటి పాట్నాను ఆ రోజుల్లో పాటలీపుత్రం అని పిలిచేవారు. అక్కడికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో హస్తిపాలుడు అనే శిష్యుడి ఇంట్లో 73వ ఏట అనారోగ్యంతో మరణించాడు.

## సత్యంతోనే విమోచన

ఒక కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు ఉండేవారు. ఒకాయన ఉన్నతోద్యోగి. మంచి జీతం, మంచి హోదా. మరొకతను చిరుద్యోగి. తక్కువ జీతం. అతనిది పెద్ద కుటుంబం. పైగా ఆర్థిక సమస్యలు. ఇన్ని ఇబ్బందులున్నా.. ఇవేవీ అతని ముఖంలో కనిపించేవి కావు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండేవాడు. ఉన్నతోద్యోగికి ఏ సమస్యలూ లేకపోయినా.. అతని ముఖంలో ఎప్పుడూ బాధ, అభద్రత కనిపించేవి. ఆ చిరుద్యోగి ప్రశాంతంగా ఉండటానికి, ఈ పెద్ద ఉద్యోగి ఆలోచనలతో సతమతమవ్వడానికి కారణం రెండు అక్షరాలు. అదే సత్యం.

చిరుద్యోగి ఏనాడూ అబద్ధమాడేవాడు కాదు. నిజం దాచేవాడు కాదు. అందుకే నిరంతరం ఆత్మవిశ్వాసంతో ఆనందంగా ఉండేవాడు. ఉన్నతోద్యోగి ఇంటాబయటా అబద్ధాలు చెప్పేవాడు! అందుకే ఎప్పుడూ అపరాధ భావంతో ఆంతర్మథనం చెందుతూ ఉండేవాడు. ఈ సందర్భంగా క్రీస్తు చెప్పిన ఒక అద్భుతమైన వాక్యాన్ని గుర్తు చేసుకోవచ్చు.

"మీరు సత్యాన్ని గ్రహిస్తారు. ఆ సత్యం మిమ్మల్ని స్వతంత్రులుగా చేస్తుంది" అంటారు ప్రభువు. సత్యంగా బతికేవారు ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. వారికి ఏ ఆందోళనా ఉండదు. వారిలో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంటుంది. అలాంటి వారు ఏ హోదాలో ఉన్నా.. ఏ సంపదలూ లేకపోయినా.. లోకం వారికి దాసోహం అవుతుంది. అందుకే 'సత్యమే జయం' అన్నారు



పెద్దలు. అబద్ధం అనేది బతుకును బందీని చేస్తే.. సత్యవంతమైన జీవితం మనిషికి స్వేచ్ఛ కలిగిస్తుంది.


# ఒకేసారి స్టార్ హీరోల పోటీ

## జూన్‌లో విడుదల కానున్న ముగ్గురి చిత్రాలు



బాక్సాఫీస్ వద్ద స్టార్ హీరోలు ఒకే నెలలో పోటీ పడితే ఎలా ఉంటుంది. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం పండగే అని చెప్పొచ్చు. అలాంటి విజువల్ ఫీస్ట్ త్వరలోనే ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. త్వరలోనే ముగ్గురు స్టార్ హీరోలు ఒకేసారి బరిలో దిగబోతున్నారని తాజా అప్‌డేట్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. విక్రమ్, ధనుష్, కమల్ హాసన్. ఈ ముగ్గురూ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న వారే కావడం విశేషం.

కాగా వీటిలో ఒకటి లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఇండియన్ 2 కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని జూన్ 13 లేదా 14న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఓ వార్త ఇప్పటికే ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది.




మరోవైపు విక్రమ్ నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవిక మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని కూడా జూన్‌లో



రిలీజ్ చేసేందుకు ఎలాన్ చేస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న రాయన్ డీ50వ గా వస్తున్న ఈ చిత్రం నుంచి ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తున్న లుక్‌తోపాటు మరో లుక్ విడుదల చేయగా.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాడు.

ఈ మూవీని జూన్ 7న విడుదలకు సన్నాహాలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు చాలా ఆసక్తికరంగా మారనుందడంలో ఎలాంటి సందేహం లేదు.

# వెబ్ సీరిస్‌లోకి సంజయ్ లీలా భన్సాలి

బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దేవదాస్, గంగూబాయి కతియావాడి, బాజీరావ్ మస్తానీ, రామ్ లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పీరియాడిక్ డ్రామా, యాక్షన్ ఎంటర్‌టైనర్, ప్రేమకథలు ఇలా జానర్ ఏదైనా కానీ తనదైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటాడు. అయితే భన్సాలీ మొదటిసారిగా నిర్మాతగా మారి ఒక వెబ్ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. ఈ సిరీస్‌తోనే డిజిటల్ ప్లాట్ ఫామ్‌లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. ఇక ఈ వెబ్ సిరీస్ పేరు హీరామండి: ది డైమండ్ బజార్ ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి స్ట్రీమింగ్ తేదీని నిర్వహాకులు అనౌన్స్ చేశారు. ఈ సిరీస్‌ను 2024 మే 01 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఇండిపెండెన్స్‌కు ముందు పాకిస్తాన్ లాహోర్‌లో ఉన్న వేశ్యల జీవితాల ఆధారంగా ఈ సిరీస్ రానున్నట్లు తెలుస్తుంది.






# గీతాంజలి మళ్లీ వచ్చింది.. 11న విడుదల

2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి'. భయపెడుతూనే ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు కొనసాగింపుగా ప్రస్తుతం 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే చిత్రం రానున్న విషయం తెలిసిందే.

శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవీవీ సినిమా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. టైటిల్ పాత్రను అంజలి పోషిస్తుండగా.. శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, అలీ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11 రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 2 గంటల 20 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తుంది. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ మొదలవుతుందని టీజర్, ట్రైలర్‌లు చూస్తే అర్థమవుతుంది.





# త్వరత్వరగా చిత్రాల పూర్తి

## కొత్త సినిమాలకు హీరోల సంతకాలు

కొత్త సినిమా ప్రయాణం మొదలు పెట్టేందుకు పలువురు కథానాయకులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఎప్పట్నుంచో చేస్తున్న సినిమాల్ని దాదాపు ముగింపు దశకు చేర్చేశారు. వీళ్లంతా ఇకనుంచి పూర్తయిన ఆయా సినిమాల ప్రచార హంగామాతోనూ... మరోవైపు కొత్త సినిమాల ప్రయాణంతోనూ బిజీగా గడపనున్నారు. కథానాయకులు ఏకకాలంలో రెండు మూడు సినిమాలకి పచ్చజెండా ఊపుతున్నారు. ఒక సినిమా పూర్తవ్వగానే మరో సినిమా కోసం రంగంలోకి దిగుతున్నారు. ప్రభాస్, పవన్‌కల్యాణ్ తదితర కథానాయకులైతే ఏకకాలంలో రెండు మూడు సినిమాల్ని సెట్స్‌పైకి తీసుకెళు తున్నారు. పాన్ ఇండియా సినిమా ట్రెండ్ మొదలయ్యాక ఒకొక్క సినిమా




కోసం కథానాయకులు సుదీర్ఘంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇదివరకు ఏడాదికి ఒకట్రెండు సినిమాలతో సందడి చేసిన కథానాయకులు... ఇప్పుడు ఒక్కో సినిమా కోసం రెండు మూడేళ్లు కేటాయించాల్సి వస్తోంది. విడుదల తేదీలు పదే పదే మారిపోతుంటాయి. చిత్రీకరణల్లోనూ, నిర్మాణానంతర పనుల్లోనూ జరుగుతున్న జాప్యమే అందుకు కారణం. అభిమానులేమో తమ కథానాయకుడి సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు. సామాజిక మాధ్యమాల ద్వారా కథానాయకుల్ని, దర్శకనిర్మాతల్ని తొందర పెడుతుంటారు. అయితే ఈమధ్య చిత్రసీమలో పరిణామాల్ని గమనిస్తే... పాన్ ఇండియా సినిమాల్లోనూ వేగం కనిపిస్తోంది. వడి వడిగా ముగింపు దశకు చేరుకుంటున్నాయి. ప్రభాస్ 'కల్కి 2898 ఎ.డి', రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్', ఎన్టీఆర్ 'దేవర', అల్లు అర్జున్ 'పుష్ప 2', రామ్ 'డబుల్ ఇస్మార్ట్'... ఇలా చాలా సినిమాల ప్రయాణం చివరి దశకు చేరుకుంది. ఇవి ఎప్పట్నుంచో చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఈ సినిమాలన్నీ పూర్తయితే, ఈ కథానాయకులంతా కూడా మరో దఫా కొత్త సినిమాలకి సంబంధించిన కొత్త కబుర్లతో అభిమానుల్లో జోష్ పెంచనున్నారు. 'కల్కి 2898 ఎ.డి'ని దాదాపుగా పూర్తి చేసిన ప్రభాస్, త్వరలోనే 'ది రాజాసాబ్', 'సలార్ 2' సినిమాలపై దృష్టి పెట్టనున్నారు. పవన్‌కల్యాణ్ 'ఓజీ' సెప్టెంబరు 27న విడుదల ఖాయమని ఇటీవలే నిర్మాత ప్రకటించారు. మరోవైపు పవన్‌కల్యాణ్ చేతిలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం ఉంది. చాలా రోజులుగా ఒకే సినిమాతో సెట్స్‌పై ఉన్న రామ్‌చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్‌ల కోసం కొత్త కథలు, పాత్రలు ఎదురు చూస్తున్నాయి. రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' తర్వాత బుచ్చిబాబు సానా దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సినిమాని లాంఛనంగా ప్రారంభించారు. వచ్చే నెల నుంచే ఆ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది. వచ్చే ఏడాది వేసవికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో సినిమాని పట్టాలెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ 'దేవర' ఈ నెలలోనే టాకీ భాగం చిత్రీకరణని పూర్తి చేసుకోనుంది. మరోవైపు ఆయన ఈ నెల నుంచే బాలీవుడ్ చిత్రం 'వార్ 2' కోసం రంగంలోకి దిగుతున్నారు. అల్లు అర్జున్ 'పుష్ప 2' చిత్రీకరణని మే నెలాఖరులోపు పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు 15 అంటూ మరోసారి విడుదల తేదీని ఖరారు చేస్తూ పోస్టర్‌ని విడుదల చేసింది. 'పుష్ప2' ముగింపు దశకు చేరుకోవడంతో, ఆయన తదుపరి చేయనున్న సినిమా గురించి చర్చ ఊపందుకుంది. బన్నీ తదుపరి చిత్రం దాదాపు అట్లీ దర్శకత్వంలోనే రూపొందనుంది. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఆ తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా కూడా చేయనున్నారు. మరో అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు ఇప్పటికే రాజమౌళి



దర్శకత్వంలో రూపొందనున్న కొత్త సినిమా కోసం రంగంలోకి దిగారు. ఈ నెలలోనే ఆ సినిమాకి సంబంధించిన కొత్త సంగతులు వినిపించే అవకాశాలున్నాయి. ఇందులో ఓ కొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారని, అందుకోసం సన్నద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. రామ్, నాగచైతన్య తదితర యువ కథానాయకులు కూడా సెట్స్‌పై ఉన్న సినిమాల్ని పూర్తి చేసి కొత్త సినిమాలతో రంగంలోకి దిగేందుకు ప్రయత్నిస్తున్నారు. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న 'తండేల్' చిత్రీకరణ సింహభాగం పూర్తి చేసుకుంది. ఆయన కార్తీక్ దండు దర్శకత్వంలో తదుపరి సినిమాని చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డబుల్ ఇస్మార్ట్' దాదాపు పూర్తయింది. కొంత టాకీ, కొన్ని పాటలు మాత్రమే చిత్రీకరించాల్సి ఉంది. నాని కథానాయకుడిగా నటిస్తున్న 'సరిపోదా శనివారం' కూడా ఆగస్టు 29న విడుదల ఖరారైంది. ఇప్పటికే ఆయన 'దసరా' కలయికలో సినిమాని ప్రకటించారు. 'ఫ్యామిలీస్టార్'తో శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన విజయ్ దేవరకొండ... వెంటనే గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సినిమా కోసం రంగంలోకి దిగనున్నారు. స్పై థ్రిల్లర్ కథతో భారీ హంగులతో రూపొందనున్న సినిమా ఇది. ఈ వేసవి తర్వాత పలువురు అగ్ర తారల సినిమాల విడుదలతోపాటు, వాళ్ల కొత్త సినిమాల చిత్రీకరణలతో చిత్రసీమలో కోలాహలం కనిపించనుంది.

# పుష్ప-2 టీజర్ కోసం ప్లాన్

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్. పుష్ప ది రైజ్‌కు కొనసాగింపుగా వస్తోన్న ఈ చిత్రంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి పుష్పరాజ్‌గా రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నట్టు ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెబుతున్నాయి. ఇప్పటికే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్నట్టు ఓ స్టిల్ బయటకు కూడా వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో సుకుమార్, సునీల్, ఫహద్ ఫాసిల్, బ్రహ్మాజీతో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. యావత్ దేశంతోపాటు బహుశా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొంతమంది సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్నందున.. మేము టీజర్ ద్వారా దాని కోసం ప్లాన్ చేస్తున్నాము. ఆ రోజు కోసం మీరు సిద్ధంగా ఉన్నారా ? అంటూ అనసూయ భరద్వాజ్ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటో ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. పుష్ప ఫ్రాంఛైజీలో సునీల్ మంగళం శ్రీనుగా నటించగా.. అతడి భార్య మంగళం దాక్షాయణిగా నటించింది అనసూయ భరద్వాజ్. పుష్ప రాజ్ బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి మళ్లీ వస్తున్నాడు.. అంటూ మేకర్స్ లాంఛ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.





## సాగర్ నీటిని ఖమ్మం జిల్లాకు తరలించడంపై ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆగ్రహం

### లిఫ్ట్స్ తెరిచి నల్గొండ జిల్లాకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్

**సూర్యాపేట ఏప్రిల్ 6 (వెలుతురు):** సాగర్ నీటిని ఖమ్మం జిల్లాకు తరలించడంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా మంత్రులు ఇద్దరు సోయి లేకుండా పడుకున్నారని ఎద్దేవా చేశారు. నల్గొండ జిల్లా నుండి నీళ్లు వెళ్తున్నా ఇక్కడి ఇద్దరు మంత్రులకు సోయి లేకుండా ఉందన్నారు. పంటలకు సాగు నీరు లేక, పశువులకు తాగు నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇద్దరు మంత్రులు సోయి నుండి నిద్ర లేచి లిఫ్ట్స్ తెరిచి నల్గొండ జిల్లాకు నీళ్లు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. సాగర్ నీటిని ఖమ్మం తరలించడంపై నల్లగొండ రైతులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఊటీ ట్రిప్‌కు కేవలం రూ.13 వేలే !..

### ఐఆర్సిటిసి టూర్ ప్యాకేజీ

**హైదరాబాద్ ఏప్రిల్ 6 (వెలుతురు):** వేసవి వేడిమిని తట్టుకోలేక చాలా మంది వేసవి కాలంలో చల్లని విడుదలకు వెళ్లాలని అనుకుంటారు. పేదలకైతే సాధ్యం కాదు కానీ, కాస్త వెసలుబాటు ఉన్నవారికి ఇది సాధ్యమే. సాధారణంగా చాలా మంది సిమ్లా,



ఊటీ, కశ్మీర్ వంటి ప్రాంతాలకు ట్రిప్ వేస్తుంటారు. కాగా ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్ సిటిసి) ఓ బెస్ట్ ప్యాకేజీని తీసుకొచ్చింది. దాని ప్రకారం ప్రయాణం,భోజనంతో పాటు వసతి ఉండనున్నది. ఐఆర్ సిటిసి అందించే తాజా టూర్ ప్యాకేజీ ఏప్రిల్ 9 నుంచి మే 28 వరకు అందుబాటులో ఉండనున్నది. 'అల్టిమేట్ ఊటీ ఎక్స్ హైదరాబాద్'పేరిట ఈ టూర్ ప్యాకేజీ అందిస్తున్నారు. సికింద్రాబాద్, గుంటూరు, నల్గొండ, తెనాలి రైల్వే స్టేషన్లలో యాత్రికులు ఈ రైలు ఎక్కొచ్చు. సమయం తక్కువ కనుక వెంటనే ఆఫర్ ను వినియోగించుకోండి ! ఏప్రిల్ 9కి సంబంధించిన టికెట్లు అమ్ముడయిపోయాయి. ఇక మిగిలింది ఏప్రిల్ 16,23,30 మే14,21,28 తేదీలవి మాత్రం అందుబాటులో ఉన్నాయి. ఊటీని 'హిల్ స్టేషన్ క్వీన్' అంటారు. నీలగిరి జిల్లా రాజధాని ఊటీ. దక్షిణ భారత దేశంలో అత్యంత ప్రసిద్ధ పర్యాటక కేంద్రం. నీలగిరి పర్వతాల్లో రైలు ప్రయాణం అదనపు ఆకర్షణ. ఊటీ ప్రదేశం సముద్ర మట్టానికి 2240 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఊటీలో సుందరమైన ప్రాంతాలను ఎంజాయ్ చేయొచ్చు.

### తమ పార్టీ అధికారంలోకి వస్తే

## 25 గ్యారంటీలను అమలు చేస్తాం

### కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే


**జైపూర్ ఏప్రిల్ 6(వెలుతురు):** తమ పార్టీ అధికారంలోకి వస్తే 25 గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చెప్పారు. శనివారం జైపూర్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్యారంటీలను అమలు చేస్తామని తాము హామి ఇచ్చామని.. ప్రధాని మోడీలా తాము అబద్దాలు చెప్పడం లేదన్నారు. మోడీ అనేక గ్యారంటీలను ప్రకటించారని, ఇప్పటివరకు ఆయన ఏ గ్యారంటీని పూర్తిగా అమలు చేశారని మిమ్మల్నీ అడగాలను కుంటా నన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ.. గత 10 ఏళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని.. మరి, 20 కోట్ల ఉద్యోగాలు వచ్చాయా? లేదా? అని ప్రజలనుద్దేశించి ఖర్గే అడిగారు.బెదరింపులతో ప్రతిపక్ష నేతలు బిజెపిలో చేరుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ అన్నారు. నేడు మన దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని..మన రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆమె చెప్పారు.




## ఇందిరమ్మ ఇళ్లకు హడ్కో నిధులు

### రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తుపై తొలి దశలో రూ. 3000 కోట్లను రుణం

**హైదరాబాద్ ఏప్రిల్ 6(వెలుతురు):** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధుల కొరత తీరనున్నది. రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తుపై తొలి దశలో రూ. 3000 కోట్లను రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు రుణం ఇచ్చేందుకు హడ్కో అంగీకరించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఏటా 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత నెలలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రారంభించింది. లోక్ సభ ఎన్నికలు ముగిసిన తరువాత అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చట్టింది. నిధుల కొరత రాకుండా హడ్కో నుంచి రుణం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ ప్రాంతంలో నిర్మించే ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది. కేంద్ర నుంచి ఈ మొత్తాన్ని కూడా సేకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది.ఇళ్ల నిర్మాణానికి దశల వారీగా రుణం ఇవ్వాలని కూడా హడ్కో నిర్ణయించింది. తొలి దశలో రూ. 850 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయని సమాచారం. ఇందిరమ్మ ఇళ్లను ఇళ్లు లేని వారికి ఇస్తారా, లేక ఇళ్లు లేని మహిళల పేరిటే ఇస్తారా? అన్నది శేష ప్రశ్న. ఎందుకంటే ఒంటరి పురుషులు, వృద్ధులను లెక్కలోకి తీసుకోరా అన్నది కొందరి ప్రశ్న.





# సిద్దిపేట అభివృద్ధిని ఓర్వలేని వారికి బుద్ధి చెప్పాలి

### వెంకట్రామరెడ్డికి ఘన విజయం అందించాలి

### మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

**సిద్దిపేట రూరల్, వెలుతురు ఏప్రిల్06:** సిద్దిపేట అభివృద్ధి అంటేనే ఓర్వలేని కాంగ్రెస్ బీజేపీ లకు ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పిలుపునిచ్చారు సిద్దిపేట లోని లావణ్య గార్డెన్స్ లో జరిగిన మండల కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి తో కలిసి మాట్లాడారు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సిద్దిపేట గడ్డ అభివృద్ధి పై రేవంత్ రెడ్డి రఘునందన్ రావులు ఓర్వడం లేదన్నారు.

పులివెందుల కుప్పం తరహాలో బీఆర్ఎస్ అడ్డగా సిద్దిపేటకు పేరుందన్నారు. 100 అబద్దాలు ఆడి 6 గ్యారంటీలు అని బాండ్ పేపర్ల మీద సంతకాలు చేసి నేడు మోసం చేశారన్నారు

అబద్దాలు ఆడి మోసం చేసిన రఘునందన్ రావుకు దుబ్బాకలో చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి మనసున్న వ్యక్తి అని ఆయన 100 కోట్ల తో ట్రస్టు ఏర్పాటు చేసి మీకు అండగా నిలుస్తామన్నారు ఘన విజయం అందించి అండగా ఉండాలని కోరారు

నా ప్రాణం పోయినా మాట తప్పేది లేదు ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్ ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డిజిలా కలెక్టర్‌గా నాకు పెరు తెచ్చారు ఎంపీగా కూడా ఘన విజయం అందించి ఆశీర్వదించాలని ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్ ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు నాకు కలెక్టర్ గా గుర్తింపు ఇచ్చింది ఈ గడ్డ అని ఎంపీ గా గెలిచి ప్రజా సేవ చేసి రుణం తీర్చుకుంటానన్నారు మట్టిలో కలిసే వరకు మీతోనే ఉంటానని కేసీఆర్ హరీశ్‌రావుల సహకారంతో మీకు అండగా ఉంటామన్నారు.

ట్రస్టు ఏర్పాటు చేస్తానంటే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, మాట తప్పనని 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి యువతకు అండగా నిలుస్తానన్నారు పేదలకు సహాయం చేస్తానంటే కొంతమంది విమర్శలు చేస్తున్నారని, నేను మాట్లాడిన మాటలు రికార్డ్ చేసుకోవాలన్నారు ట్రస్టు ద్వారా కోచింగ్ కేంద్రాలు వృత్తి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేసి జాబ్ మేళా ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు అలాగే మహిళ లకు సైతం కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయిస్తామన్నారు

ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి బీఆర్ఎస్ శ్రేణులకు నిరుపేదలకు అండగా ఉంటామన్నారు బాబుకు అండగా నిలిచా నేను కలెక్టర్ గా ఉన్నప్పుడు బాబు అనే యువకుడు నా బంగ్లాలో పనిచేసేవాడు 5 ఏళ్ళు నాతో ఉంటూ ప్రేమగా మెదిలేవాడు నేను కలెక్టర్ గా రాజీనామా చేసిన తర్వాత గత ఏడాది మార్చి 2న బాబు కు రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు బాబు ఆరోగ్యం కోసం రూ.58 లక్షలు ఖర్చు చేశామని...బాబు బాగు అయిన తర్వాత వెంకటేశ్వర స్వామికి తలనీలాలు ఇచ్చి మొక్కు తీర్చుకోవడం జరిగిందని గుర్తు చేశారు..అలాగే సిద్దిపేట పట్టణానికి చెందిన నిరుపేద మహిళకు బట్టల షాప్ ఏర్పాటు చేసి ఆదుకోవడం జరిగిందని కుమార్తె లకు చదువులు చెప్పించడం జరిగిందన్నారు ఇల్లు లేక పోవడంతో హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు

సమాజం మీద పూర్తి అవగాహన కలిగివున్న వ్యక్తి మన ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ పేర్కొన్నారు సేవాభావం ఉన్న వ్యక్తి కావడంతో ఎంపీ అభ్యర్థి గా గెలిస్తే మనకు ఎంతో మేలు జరుగుతుందన్నారు భారీ మెజారిటీతో గెలిపించి సత్తా చాటాలన్నారు బీఆర్ఎస్ పార్టీని బదునామ్ చేయడానికే మెడిగడ్డ సమస్యను వాడుకుంటున్నారన్నారు. సిద్దిపేట గజ్వేల్ అభివృద్ధి కోసం కుళ్లు కున్న వారికి గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు

సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట రూరల్ మండలం మొదటి నుండి బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీ అందించిందని, ఎంపీ ఎన్నికల్లో హవా కొనసాగుతుందన్నారు సిద్దిపేట అభివృద్ధి పై ఓర్వలేని వారిని ఓట్ల తో బుద్ధి చెప్పాలన్నారు.

### త్వరలోయుపిఐ విధానం ద్వారా

# బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్ చేసే సౌకర్యం

### రెపోరేటు యథాతథంగా కొనసాగింపు

### 202425కు జిడిపి అంచనా 7 శాతం


### ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి

**ముంబై ఏప్రిల్ 6(వెలుతురు):** యుపిఐ (యునిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్) విధానం ద్వారా బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్ చేసే సౌకర్యాన్ని త్వరలో తీసుకురానున్నామని ఆర్‌బిఐ(భారతీయ రిజర్వు బ్యాంక్) గవర్నర్ శక్తికాం త దాస్ ప్రకటించారు. ఆర్‌బిఐ ఎంపిసి (ద్రవ్యపరపతి విధాన కమిటీ) సమీక్ష వివరాలను గవర్నర్ శక్తికాంత దా స్ మీడియాకు వెల్లడించారు. యుపిఐ సిస్ట మ్ ద్వారా కూడా బ్యాంకులో డబ్బులు డి పాజిట్ చేయవచ్చని, ఈ సదుపాయంతో ప్రాంతాలకు డబ్బు పంపే సమయం ఆదా అవుతుందని ఆయన వివరించారు.

ప్రస్తుతం నగదు తీసుకుని మెషిన్‌లో వేయాలి, మొత్తం ప్రక్రియ పూర్తయితేనే డబ్బు ఖాతాకు బదిలీ అవుతుంది. అయితే ద్వారా నగదు డిపాజిట్ల కు ఆర్‌బిఐ అనుమతినిచ్చిందని శక్తికాంత తెలిపారు. ప్రస్తుతం కార్డు రహి త నగదును ఎటిఎం నుంచి విత్‌డ్రా ప్రస్తుతం చాలా మంది వినియోగదారులు ఏటిఎంలలో డబ్బును డిపాజిట్ చేసేందుకు నగదుతోపాటు డెబిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఈ నగదు డిపాజిట్ యంత్రాలు బ్యాంకు ఉద్యోగుల పనిని తగ్గించడంలో ఎంతగానో దోహదం చేస్తున్నాయి. దీంతో బ్యాంకుల వద్ద పొడవైన క్యూలు కూడా తగ్గాయి. అందువల్ల ఈ సేవను మరింత విస్తరించాలని నిర్ణయించుకున్నామని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు.

#### త్వరలో మార్గదర్శకాలు

బ్యాంకులో యుపిఐ ద్వారా డబ్బు డిపాజి ట్ చేసేందుకు సంబం ధించిన మార్గదర్శకాలను త్వరలో విడుదల చేస్తామని ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ప్రస్తుతం ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రు మెంట్స్ (పిపిఐ) ద్వారా యుపిఐ చెల్లింపును పిపిఐ జారీచేసేవారి వెబ్ లేదా మొబైల్ యాప్ ద్వారా మాత్రమే చేయవచ్చు. ఇప్పుడు పిపిఐ వాలెట్ ద్వారా యుపిఐ చెల్లింపు చేయడానికి థర్డ్ పార్టీ యుపిఐ యాప్‌ను అనుమతించే ప్రతిపాదన ఉంది. అంతేకాకుండా చిన్న లావాదేవీలకు కూడా డిజిటల్ చెల్లింపులు ప్రోత్సహిస్తామని గవర్నర్ అన్నారు.




#### కొత్త వ్యవస్థ ఎలా పని చేస్తుంది?

యుపిఐ ద్వారా నగదు డిపాజిట్ చేసే ఈ విధానం ప్రస్తుతం కొనసాగుతున్న విత్‌డ్రా ప్రక్రియను పోలి ఉంటుంది. ప్రస్తుతం కా ర్డ్‌లెస్ నగదును విత్‌డ్రా చేయాలనుకుంటే, యుపిఐ కార్డ్‌లెస్ నగదు ఎంపికను ఎంచుకోవాలి. దీని తర్వాత మొత్తాన్ని ఎంపిక చేసుకోవాలి. క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసిన తర్వాత యుపిఐ పిన్‌ను నమోదు చేయ డం ద్వారా డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. డబ్బులు డిపాజిట్ చేసే విధానం కూడా ఇదే విధంగా ఉండబోతోంది.

#### ఇఎంఐ చెల్లించే వారికి ఊరట లేదు

వడ్డీ రేట్లు తగ్గుతాయని ఆశించిన ఇఎంఐ చెల్లింపుదారులు, ప్రజలు నిరాశే ఎదురైం ది. ఆర్‌బిఐ సమీక్షలో బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ మరోసారి రెపో రేటును 6 మంది సభ్యులలో 5 మంది స భ్యులు రెపో రేటును మార్చకూడదని ఓటు వేశారు. రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉండనివ్వాలని ఎంపిసి నిర్ణయించినట్లు గవర్నర్ తెలిపారు. ఆర్‌బిఐ క్రీపో రేటులో ఎలాంటి మార్పు చేయకపోవడం ఇది వరుసగా ఏడోసారి.

రిజర్వ్ బ్యాంక్ ఎంపిసి చివరిసారిగా రెపో రేటును 14 నెలల క్రితం 2023 ఫిబ్రవరిలో మార్చింది.

అప్పట్లో రెపో రేటును 6.50 శాతానికి పెంచారు. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం 5 శాతం పైన ఉండగా, 4 శాతం దిగువకు తీసుకోవాలని ఆర్‌బిఐ భావిస్తోంది. ఫిబ్రవ రి నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.09 శాతానికి తగ్గింది. మార్చి నెల గణాంకాలు ఇం కా విడుదల కాలేదు. డిసెంబర్ త్రైమాసికంలో జిడిపి వృద్ధి రేటు 8 శాతానికి పైగా ఉంది. మార్చి త్రైమాసికంలో మొత్తం ఆర్థి క సంవత్సరం 2023-24లో వృద్ధి రేటు 8 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా.

ప్రస్తుత సిరీస్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం కనిష్ట స్థాయికి దిగజారినప్పటికీ, ఆహార పదార్థాల పరంగా ద్రవ్యోల్బణం పరిస్థితి అనిశ్చితం గానే ఉందని గవర్నర్ చెప్పారు.

## జగన్ కులానికి పదవులు, పెత్తనం.. క్రిస్టియన్‌లకు మొండి చేయి

### జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ జోసెఫ్

**గుంటూరు ఏప్రిల్ 6(వెలుతురు):** అన్ని వర్గాల కంటే క్రైస్తవ సమాజానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఘోరమైన అన్యాయం చేశారని జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ జోసెఫ్ మోసిగంటి ఆరోపించారు.ఈనెల ఏప్రిల్ 2 నుంచి ముగ్గురు నూతన రాజ్యసభ ఎంపీలు సభ్యత్వంతో, వైఎస్ఆర్ సిపి రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ సాధించింది, 11 ఎంపీలు కి, 11 ఎంపీలు వైయస్సార్సీపి వసమైనవి, కానీ జగన్ గారు క్రైస్తవుడు, క్రైస్తవులకు ఎక్కువ చేస్తున్నాడు అనుకుంటారు, వైఎస్ఆర్ సిపిలో పదవులు, పెత్తనం రెడ్లకి, పేదలకును పథకాలకి పరిమతం చేసి జగన్ మోసం చేసారని అన్నారు. సొంత మతంకి మొండి చేయి, దీనికి నిదర్శనం 11 రాజ్యసభ ఎంపీలలో, ఐదుగురు రెడ్డి సామాజిక వర్గం సంబంధించిన వారు, ఒక్కటి కూడా క్రైస్తవులకు ఇవ్వలేదని పేర్కొన్నారు. అలాగే 48 ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా నలుగురు ముస్లిం వర్గానికి ఇస్తే, ఒక్కటి కూడా క్రైస్తవ సమాజానికి ఇవ్వలేదు, మన పక్కనే ఉన్న చిన్న రాష్ట్రమైన తెలంగాణలో కూడా ఒక ఎమ్మెల్సీని క్రైస్తవులకు గత ప్రభుత్వం కేటాయించింది. జగన్ ఇవ్వక పోగా, షెడ్యూల్ కులాల వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి, క్రైస్తవ మైనారిటీకి ఇచ్చినట్టు జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారని అని విమర్శించారు.క్రైస్తవులంటే ఒక్క షెడ్యూల్ కులాల వారే కాదని, ఏ కులాల వారైనా ఏసుప్రభుని నమ్మి, చర్చికి వెళ్తూ, రాజ్యాంగ ప్రకారం క్రైస్తవుడుగా నమోదు చేసుకుంటే వారు క్రైస్తవ మైనార్టీ క్రిందకు వస్తారని. షెడ్యూల్ కులాల వారు చర్చికి వెళ్తూ, క్రైస్తవ పేరు ఉన్నప్పటికీ, వారు బహిరంగంగా క్రైస్తవుడుగా డిక్లేర్ చేసుకోకపోతే, వారు క్రైస్తవ మైనార్టీ క్రిందకు రారని, ఎస్సీ షెడ్యూల్ కులాల కోటలోనే ఉంటారని , ఈ విషయం తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి గారు క్రైస్తవులను పుచ్చారని వాపోయారు, ఒక వ్యక్తిని షెడ్యూల్ క్యాస్ట్ కోటాలోను, క్రైస్తవ మైనారిటీలోను ఎలా చూపిస్తారని జోసెఫ్ మోసిగంటి ప్రశ్నించారు.రాజ్యాంగం లోని



1950 షెడ్యూల్ క్యాస్ట్ ఆర్డర్ ప్రకారం భారతదేశంలో ఒక్క షెడ్యూల్ కులాల వారు ఏసుప్రభు నమ్మితే వారుకున్న 15 శాతం షెడ్యూల్ క్యాస్ట్ రిజర్వేషన్ పోతుంది, ఒక శాతం రిజర్వేషన్ వున్న బీసిసి క్యాటగిరి లోకి వెళ్ళిపోతారు, ఇది ఒక అన్యాయం. ఆ అన్యాయం భరించి షెడ్యూల్ కులాల వారు రిజర్వేషన్ వదులుకుని బీసిసి క్రైస్తవులుగా ఉంటే, జగన్ గారు, ఎస్సిలకు ఇచ్చి, క్రైస్తవులకు ఇచ్చినట్టుగా చూపించి క్రైస్తవలకు అన్యాయం చేసారు. నామినేటెడ్ పదవుల విషయం లో క్రైస్తవులైన బీసిసి లని బీసీల కోటా కింద న్యాయం చేయలేదు, క్రైస్తవ మైనారిటీ కోటా కింద న్యాయం చేయ లేదు. ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని జగన్ జాన్ వెస్లీ ఎస్సిమాల వర్గానికి ఇచ్చారు.జగన్మోహన్ రెడ్డి గారు 18 ఎమ్మెల్సీల ఖాళీలకు అభ్యర్థులను నియమిస్తూ, నా ఎస్సీలకు, బీసీలకు, మైనారిటీలకు సమన్యాయం చేశాను అని మాట్లాడారని, దాన్లో ముస్లింలు లేరని, క్రైస్తవ పేర్లు ఉన్నాయని కానీ వారు క్రైస్తవులుగా డిక్లేర్ చేసుకోలేదని, ఒకాయన బొమ్మి ఇజ్రాయిల్, ఎస్సీ మాదిగ సామాజిక వర్గం, ఇంకొకరు చంద్రగిరి యేసు రత్నం, ఆయన వడ్డెర సామాజిక వర్గం, కానీ వారి పేర్లు మాత్రమే క్రైస్తవ పేర్లని, క్రైస్తవ సమాజ పక్షంగా వారేమి లేరని , ఇజ్రాయిల్, యేసు రత్నం మాట్లాడుతూ వారి స్పీచెస్ లో వారు, వారి సామాజిక వర్గాన్ని ప్రస్తావించారు గాని, క్రైస్తవ సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చెప్ప లేదని అయినా జగన్ గారు వారిని క్రైస్తవ మైనారిటీ కింద ఇచ్చినట్టు చెప్పటం, క్రైస్తవులను పుచ్చటమేనని ప్రొఫెసర్ జోసెఫ్ అన్నారు. 48 ఎమ్మెల్సీ స్థానాలలో, నాలుగు ఎమ్మెల్సీ ముస్లిం వర్గానికి ఇచ్చారు , 11 రాజ్య సభ స్థానాలలో, ఐదు రాజ్య సభ స్థానాలు రెడ్లకు ఇచ్చారు, ఒక్క స్థానం కూడా క్రైస్తవులకు ఇవ్వలేదు. రాజ్యాంగం ప్రకారం మైనారిటీస్ గా క్రిస్టియన్, ముస్లిం, సిక్, బుద్దిస్ట్, జురాస్టియన్ అయితే, ఒక్క ముస్లిం వర్గానినే మైనారిటీ గా చూస్తున్నారు. భారతదేశ రాజ్యాంగం క్రైస్తవులను మైనార్టీలుగా గుర్తిస్తే, జగన్ గారు క్రైస్తవలను ఆంధ్ర రాష్ట్రంలో మైనారిటీగా గుర్తించలేదన్నారు.సుమారు రెడ్లు 70 శాతం వైసీపీ కి ఓట్లు వేస్తే, సుమారు 25 శాతం ఉన్న క్రైస్తవ సమాజాం, జగన్ గారిని ఓన్ చేసుకుని 98% ఓట్లేసిన క్రైస్తవుల పట్ల, కృతజ్ఞత లేకుండా, జగన్ మోసం చేశారని, రాష్ట్రం మొత్తాన్ని నలుగురు రెడ్లకు పంచి ఇచ్చారని సజ్జల, వై వి సుబ్బా రెడ్డి, విజయ సాయిరెడ్డి ,పెద్ది రెడ్డి రామ చంద్ర రెడ్డి, దీనిని క్రైస్తవ సమాజాం గుర్తించి, ఎవరికి ఓటు వేయాలో నిర్ణయం తీసుకోవాలని డాక్టర్ జోసెఫ్ కోరారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com